జైత్ర
మల్టీ స్పెషాలిటీ
హాస్పిటల్

PRGI NO TGTEL/26/A2948

జ్యోతి శ్వేత
JYYOTHI SHWETHA
దినపత్రిక

హైదరాబాద్, విజయవాడ ‖సంపుటి:1 ‖ సంచిక: 76‖ మంగళవారం‖ 11-8-2026 ‖ పేజీలు: 8 ‖ వెల 3/-

శ్రీ పరాభవ నామ సంవత్సరం దక్షిణాయనం - గ్రీష్మ ఋతువు ఆషాడ మాసం - కృష్ణపక్షం సూర్యోదయం - ఉ. 6:01 సూర్యాస్తమయం - సా. 6:40 తిథి చతుర్దశి రా. 1:54o వరకు తరువాత అమావాస్య సంస్కృత వారం భౌమ వాసరః నక్షత్రం పునర్వసు ఉ. 10:07 వరకు తరువాత పుష్యమి యోగం సిద్ధి సా. 6:48 వరకు కరణం విష్టి మ. 3:24 వరకు శకుని రా. 1:54o వరకు వర్జ్యం సా. 5:26 నుండి సా. 6:53 వరకు దుర్ముహూర్తం ఉ. 8:33 నుండి ఉ. 9:24 వరకు రా. 11:13 నుండి రా. 11:58 వరకు రాహుకాలం మ. 3:31 నుండి సా. 5:05 వరకు యమగండం ఉ. 9:11 నుండి ఉ. 10:46 వరకు గుళికాకాలం మ. 12:21 నుండి మ. 1:56 వరకు బ్రహ్మముహూర్తం తె. 4:25 నుండి తె. 5:13 వరకు అమృత ఘడియలు ఉ. 7:58 నుండి ఉ. 9:25 వరకు అభిజిత్ ముహూర్తం ఉ. 11:56 నుండి మ. 12:46 వరకు గమనిక: "o" అనగా మరుసటి రోజున



తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా సమృద్ధిగా వర్షాలు కురిసి, కృష్ణా--గోదావరి నదులు జలకళతో కళకళలాడాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలని భగవంతుడిని ప్రార్థించారు. సమృద్ధిగా వర్షాలు కురవాలని ఆకాంక్షిస్తూ తెలంగాణ ప్రభుత్వం నాగార్జునసాగర్‌లోని కృష్ణానది ఒడ్డున విజయ విహారంలో నిర్వహించిన 'మహా వరుణ యాగం' సోమవారం పూర్ణాహుతితో ముగిసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు యాగంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# తెలంగాణను వర్షాలతో సుభిక్షం చేయాలి

## మహా వరుణ యాగంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రార్థనలు

### 108 మంది రుత్వికులతో శాస్త్రోక్తంగా యాగం.. పూర్ణాహుతితో ముగింపు

నాగార్జునసాగర్, ఆగస్టు 10: యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి చెందిన వేద పండితులు, అర్చకుల మార్గదర్శకత్వంలో 108 మంది రుత్వికులు 11 హోమగుండాల్లో శాస్త్రోక్తంగా హోమాలు నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల మధ్య ముఖ్యమంత్రి సమక్షంలో పూర్ణాహుతి సమర్పించారు. నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులు రోజంతా జరిగిన యాగ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ వర్షాల కోసం యాగాలు, యజ్ఞాలు, పూజలు నిర్వహించడం భారతీయ సంస్కృతిలో పూర్వీకుల నుంచి వస్తున్న శతాబ్దాల ఆధ్యాత్మిక సంప్రదాయమని పేర్కొన్నారు. ప్రభుత్వం శాస్త్రీయ అంచనాలు, ప్రణాళికల ఆధారంగా ముందుకు సాగుతూనే ప్రకృతి, వర్షం, వ్యవసాయం, మానవ జీవితం మధ్య ఉన్న అనుబంధాన్ని ప్రతిబింబించే సంస్కృతి, సంప్రదాయాలను కూడా గౌరవిస్తోందన్నారు. ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది రాష్ట్రంలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందన్న భారత వాతావరణ శాఖ అంచనాల నేపథ్యంలో ప్రభుత్వం మహా వరుణ యాగాన్ని నిర్వహించినట్లు (మిగతా 2వ పేజీలో)

## భూ రికార్డుల ప్రక్షాళనకు.. శ్రీకారం



2

**2027 నాటికి రీసర్వే పూర్తి.. కొత్త పాస్‌బుక్కులకు భద్రత**

**32.22 లక్షల పాస్‌బుక్కుల పంపిణీ.. ముఖ్యమంత్రి చంద్రబాబు**

రాష్ట్రంలో భూ రికార్డుల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టామని, 2027 నాటికి భూముల రీసర్వే ప్రక్రియను పూర్తి చేసి ప్రభుత్వ అధికారిక చిహ్నంతో కూడిన పట్టాదారు పాస్‌బుక్కులను రైతులు, భూ యజమానులకు అందిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. రెవెన్యూ సంబంధిత సమస్యలను పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గంలోని కలిదిండిలో సోమవారం నిర్వహించిన 'మీ భూమి--మీ హక్కు' పట్టాదారు పాస్‌బుక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.



## ఫోర్త్ సిటీ భూ కేటాయింపులపై విచారణ జరపాలి

**బీఆర్ఎస్ అధికార ప్రతినిధి మన్నె క్రిశాంక్**

ఫోర్త్ సిటీ పరిధిలో ప్రభుత్వ భూముల కేటాయింపులో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తన పదవిని కుటుంబ సభ్యుల వ్యాపార ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేశారని బీఆర్ఎస్ అధికార ప్రతినిధి మన్నె క్రిశాంక్ ఆరోపించారు. టెసెరాక్ట్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు భూమి కేటాయింపుపై స్వతంత్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

హైదరాబాద్, ఆగస్టు 10:ముఖ్య మంత్రి సోదరుడు అనుముల కొండల్ రెడ్డి చైర్మన్‌గా ఉన్న టెసెరాక్ట్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ సంస్థకు రావిర్యా లలో సుమారు 20,234 చదరపు మీటర్ల ప్రభుత్వ భూమిని చదరపు మీటరుకు రూ.3,707 చొప్పున కేటాయించారని క్రిశాంక్ ఆరోపించారు. తాను ఉటంకించిన కార్పొరేట్ రికార్డుల ప్రకారం రూ.లక్ష పెయిడ్‌అప్ క్యాపిటల్ మాత్రమే ఉండి, ఉద్యోగుల సంఖ్య సున్నాగా నమోదైన (మిగతా 2వ పేజీలో)



## కేంద్ర విధానాలపై ఖమ్మంలో 'జైల్ భరో'

**రైతులు, కార్మికుల భారీ ప్రదర్శన**

**గుమ్మడి నర్సయ్య సహా పలువురి అరెస్ట్**

ఖమ్మం, ఆగస్టు 10:కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఖమ్మం నగరంలో సోమవారం చేపట్టిన 'జైల్ భరో' ఉద్యమం ఉద్రిక్తంగా మారింది. రైతులు, కార్మికులు, ప్రజా సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో రోడ్లపైకి వచ్చి నిరసన తెలపగా, మాజీ ఎమ్మెల్యే, రైతు నాయకుడు గుమ్మడి నర్సయ్యతో పాటు పలువురు నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అఖిలపక్ష కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా (మిగతా 2వ పేజీలో)



## నీటి వినియోగంలో అప్రమత్తంగా వ్యవహరిస్తాం

**రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

ఎల్‌నినో ప్రభావంతో రానున్న నెలల్లో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు పరిపాలనా చర్యలు, సమర్థవంతమైన జల నిర్వహణకు ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

నాగార్జునసాగర్, ఆగస్టు 10 (మన దీపం):సోమవారం నాగార్జునసాగర్‌లో నిర్వహించిన మహా వరుణ యాగం సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సమృద్ధిగా వర్షాలు కురవాలని ప్రభుత్వం ఆకాంక్షిస్తోందన్నారు. అదే సమయంలో జలాశయాలు, నదులు, చెరువుల్లో అందుబాటులో ఉన్న ప్రతి నీటి చుక్కను సమర్థవంతంగా వినియోగించుకునేలా నీటిపారుదల వ్యవస్థను సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. కృష్ణా నది తీరంలో నిర్వహించిన వరుణ యాగం ద్వారా తెలంగాణ అంతటా మంచి వర్షాలు కురవాలని, కృష్ణా, గోదావరి నదులకు సమృద్ధిగా వరద ప్రవాహాలు రావాలని, జలాశయాలు, (మిగతా 2వ పేజీలో)



## ఎస్ఐఆర్‌లో 71 లక్షల ఓట్లపై ఉత్కంఠ

**ముగిసిన ఎన్యూమరేషన్ ఫారాల గడువు**

**రాష్ట్ర ఓటర్లలో 21 శాతం 'అన్‌కలెక్టబుల్' కేటగిరీలో**

**హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డిలోనే 41.5 లక్షలు**

హైదరాబాద్, ఆగస్టు 10:తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో కీలకమైన ఎన్యూమరేషన్ ఫారాల సమర్పణ గడువు సోమవారంతో ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 71 లక్షల మంది ఓటర్లు 'అన్‌కలెక్టబుల్' కేటగిరీలో ఉండటంతో తుది ఓటర్ల జాబితాలో వీరిలో ఎంతమంది పేర్లు కొనసాగుతాయి, ఎన్ని పేర్లు తొలగిస్తారన్న అంశంపై ఉత్కంఠ నెలకొంది. రాష్ట్రంలో మొత్తం 3.38 కోట్ల (మిగతా 2వ పేజీలో)

## నేటి రాశి ఫలాలు

**మేషం:** చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. జీవిత భాగస్వామితో పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. బంధు మిత్రుల ఆదరణ పెరుగుతుంది. వృత్తి వ్యాపారాలలో ఆటుపోట్లు తొలగుతాయి. ఉద్యోగాలలో నూతన ప్రోత్సాహకాలు అందుకుంటారు.

**వృషభం:** వృత్తి ఉద్యోగాలలో మీ ప్రతిభా పాటవాలు వెలుగులోకి వస్తాయి. ఆప్తుల నుండి కీలక సమాచారం అందుతుంది. అనుకున్న పనులలో కార్యసిద్ధి కలుగుతుంది. నూతన వ్యాపారాలు విస్తరిస్తారు. నిరుద్యోగులు శుభవార్తలు అందుకుంటారు. ఆర్థిక పురోగతి కలుగుతుంది.

**మిథునం:** ఋణదాతల ఒత్తిడి పెరుగుతుంది. చేపట్టిన పనులు మందకోడిగా సాగుతాయి. తొందరపడి ఇతరులతో మాట్లాడటం మంచిది కాదు. ఆధ్యాత్మిక విషయాలపై దృష్టి సారిస్తారు. వృత్తి వ్యాపారాలలో ఆర్థిక నష్టాలు తప్పవు. ఉ ద్యోగమున అధికారుల ఆగ్రహానికి గురవుతారు. సంతాన అనారోగ్య సమస్యలుంటాయి.

**కర్కాటకం:** కుటుంబ వ్యవహారాలలో కీలక నిర్ణయాలు చేస్తారు. నిరుద్యోగులకు శుభవార్తలు అందుతాయి. సమాజంలో ప్రముఖుల సహాయంతో కొన్ని పనులు పూర్తి చేస్తారు. దూరపు బంధువుల ఆగమనంతో గృహమున సందడి వాతావరణం ఉంటుంది. వృత్తి , వ్యాపారాలు సామాన్యంగా సాగుతాయి.

**సింహం:** నూతన వాహన యోగం ఉన్నది. ఆర్థిక వ్యవహారాలు ఆశాజనకంగా ఉంటాయి. చేపట్టిన పనులలో అవరోధాలు అధిగమించి ముందుకు సాగుతారు. బంధు మిత్రులతో సఖ్యతగా వ్యవహరిస్తారు. సోదరులతో స్థిరాస్తి వివాదాలు పరిష్కారమౌతాయి. వృత్తి వ్యాపారాలు మరింత ఉత్సాహంగా సాగుతాయి.

**కన్య:** పాత ఋణాలు తీర్చడానికి నూతన ఋణ ప్రయత్నాలు చేస్తారు. కుటుంబ వ్యవహారాలలో ఆకస్మిక మార్పులుంటాయి. దూర ప్రయాణాలు వాయిదా వేయడం మంచిది. ఖర్చుకు తగినంత ఆదాయం ఉండదు. వృధా ఖర్చులు పెరుగుతాయి. వ్యాపారంలో భాగస్థులతో విభేదాలు కలుగుతాయి. వృత్తి ఉద్యోగాలలో అదనపు పని బారం తప్పదు.

**తుల:** ఆదాయ వ్యవహారాలు ఉత్సాహాన్నిస్తాయి. ఇంటా బయట విషయాలలో ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంటారు. కొన్ని వ్యవహారాలలో కుటుంబ సభ్యులు సలహాలు కలసివస్తాయి. సేవా కార్యక్రమాలకు సహాయం అందిస్తారు. స్థిరాస్తి క్రయ విక్రయాలలో లాభాలు అందుకుంటారు. ఉద్యోగాలలో వివాదాలు పరిష్కారమవుతాయి.

**వృశ్చికం:** ముఖ్యమైన వ్యవహారాలు వ్యయప్రయాసలతో కాని పూర్తికావు. దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు బాధిస్తాయి. అవసరానికి ధనం చేతిలో నిల్వ ఉండదు. నిరుద్యోగ ప్రయత్నాలు మందగిస్తాయి. కుటుంబ సభ్యులతో మాటపట్టింపులుంటాయి. ఆధ్యాత్మిక చింతన కలుగుతుంది. ఉద్యోగాలలో శ్రమ తప్పదు.

**ధనస్సు:** నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. వృత్తి ఉ ద్యోగాలలో కష్టానికి తగిన ఫలితం పొందుతారు. నూతన గృహం కొనుగోలు ప్రయత్నాలకు ఆటంకాలు తొలగుతాయి. ధన పరంగా మరింత పురోగతి కలుగుతుంది. చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. సంఘంలో గౌరవ మర్యాదలు పెరుగుతాయి.

**మకరం:** ఇంటా బయట మీ మాటకు విలువ పెరుగుతుంది. ఆకస్మిక ధనప్రాప్తి కలుగుతుంది. ఉద్యోగాలలో మీ నిర్ణయాలకు తగిన ప్రశంసలు అందుకుంటారు. గృహమున శుభకార్యములు నిర్వహిస్తారు. చిన్ననాటి మిత్రులతో విందువినోద కార్యక్రమాలలో పాల్గొంటారు. వ్యాపారమునకు పెట్టుబడులు అందుతాయి.

**కుంభం:** మీ ప్రవర్తన ఇతరులకు ఇబ్బంది కలిగిస్తుంది. వివాదాలకు దూరంగా ఉండటం మంచిది. ఋణ దాతల ఒత్తిడి పెరుగుతుంది. ప్రయాణాలలో వాహన ప్రమాద సూచనలున్నవి. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. వ్యాపారాలలో కొత్త సమస్యలు ఎదురవుతాయి. ఉద్యోగాలు నిరుత్సాహపరుస్తాయి.

**మీనం:** ఇతరులకు మాట ఇచ్చే విషయంలో జాగ్రత్త వహించాలి. పనులలో శ్రమ పెరుగుతుంది. ధనపరమైన ఇబ్బందులు తప్పవు. ఆరోగ్యం సహకరించక చికాకు పెరుగుతుంది. దూర ప్రయాణాలు వాయిదా వెయ్యడం మంచిది. బంధు మిత్రులతో మనస్పర్థలు కలుగుతాయి. వృత్తి ఉద్యోగాలలో చికాకులు ఉంటాయి.





# భూ రికార్డుల ప్రక్షాళనకు శ్రీకారం

కైకలూరు, ఆగస్టు 10: రాష్ట్రంలో భూ రికార్డుల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టామని, 2027 నాటికి భూముల రీసర్వే ప్రక్రియను పూర్తి చేసి ప్రభుత్వ అధికారిక చిహ్నంతో కూడిన పట్టాదారు పాస్‌బుక్కులను రైతులు, భూ యజమానులకు అందిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. రెవెన్యూ సంబంధిత సమస్యలను పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గంలోని కలిదిండిలో సోమవారం నిర్వహించిన 'మీ భూమి--మీ హక్కు' పట్టాదారు పాస్‌బుక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమం లో నల్లజర్ల దుర్గాభవాని అనే మహిళా రైతుకు ప్రభుత్వ అధికారిక చిహ్నంతో కూడిన కొత్త పట్టాదారు పాస్‌బుక్‌ను ముఖ్యమంత్రి అందజేసి పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలను వేగంగా ముందుకు తీసుకెళ్తున్నాయని చంద్రబాబు పేర్కొన్నారు. రెండో ప్రపంచ యుద్ధంలో పాల్గొన్న మాజీ సైనికులకు కేటాయించిన భూములను సెక్షన్ 22-ఏ పరిధిలో చేర్చి ఇబ్బందులకు గురిచేసిన సమస్యలను తమ ప్రభుత్వం పరిష్కరించి వారికి పట్టాలు అందించిందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో భూ రికార్డుల నిర్వహణలో లోపాలు చోటుచేసుకున్నాయని చంద్రబాబు ఆరోపించారు. 2019 నుంచి 2024 మధ్య భూములు, ఆస్తులను డిజిటల్ విధానంలో సెక్షన్ 22-ఏ పరిధిలోకి చేర్చడం వల్ల అనేక వివాదాలు ఏర్పడ్డాయని విమర్శించారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భూ సమస్యల పై పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు అందాయని తెలిపారు. ఈ నేపథ్యంలో రికార్డులను క్రమబ ద్ధీకరించేందుకు 'రెవెన్యూ రికార్డ్స్ రిఫార్మ్స్--2026' కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరిం చారు. కొత్తగా జారీ చేస్తున్న పట్టాదారు పాస్‌బుక్కులకు పటిష్ఠమైన భద్రతా ప్రమా ణాలను అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ఆస్తుల వివరాల్లో అక్రమ మార్పులకు అవకాశం లేకుండా బ్లాక్‌చెయిన్ సాంకేతికతతో పాటు క్యూఆర్ కోడ్ వంటి భద్రతా సదుపాయాలను పాస్‌బుక్కుల్లో పొందుపరిచినట్లు చెప్పారు. రైతుల సమక్షంలోనే రీసర్వే నిర్వహించి, వారి ఈ-కేవైసీ పూర్తయిన అనంతరం గ్రామసభల ద్వారా పారదర్శకంగా పాస్‌బుక్కుల పంపిణీ చేపడుతున్నామని పేర్కొన్నారు. ఇప్పటివరకు 32.22 లక్షల పట్టాదారు పాస్‌బుక్కులను రైతులు, భూ యజమానులకు అందజేశామని చంద్రబాబు తెలిపారు. రాబోయే ఏడు నెలల్లో 9,365 గ్రామాల్లో రీసర్వే పూర్తి చేసి 68.64 లక్షల పాస్‌బుక్కులను జారీ చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు.

# తెలంగాణను వర్షాలతో సుభిక్షం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. "తెలంగాణ అంతటా సమృద్ధిగా వర్షాలు కురవాలి. కృష్ణా, గోదావరి నదులు భారీ వరద ప్రవాహాలతో నిండాలి. శ్రీశైలం, నాగార్జునసాగర్ సహా రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులు పూర్తిస్థాయిలో నిండాలి. ప్రతి చెరువు, కుంట జలకళను సంతరించుకోవాలి" అని ముఖ్యమంత్రి ప్రార్థించారు.

భూగర్భ జలమట్టాలు పెరిగి పంటలు సమృద్ధిగా పండాలని, రైతుల ముఖాల్లో చిరునవ్వులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. తెలంగాణ పచ్చదనం, సిరిసంపదలతో కళకళలాడాలని, ప్రజలందరూ ఆరోగ్యం, ఆనందం, శ్రేయస్సుతో జీవించాలని దేవతల ఆశీస్సులు కోరారు.

ఈ మహా వరుణ యాగంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారులు కె. కేశవరావు, పి. సుదర్శన్ రెడ్డి, మాజీ మంత్రి కె. జానారెడ్డి తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నీటి వినియోగంలో అప్రమత్తంగా వ్యవహరిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

చెరువులు నిండాలని, వ్యవసాయ సీజన్ రైతులకు అనుకూలంగా ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఎల్‌నినో పరిస్థితులు బలపడుతున్న సంకేతాలు ఆందోళన కలిగిస్తున్నాయని ఉత్తమ్ పేర్కొన్నారు. రానున్న నెలల్లో వర్షపాతంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉన్నందున భవిష్యత్తులో వర్షాలు వస్తాయనే అంచనాలపైనే ఆధారపడకుండా ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటిని అత్యంత జాగ్రత్తగా వినియోగించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోందన్నారు. "ప్రతి నీటి చుక్కనూ జాగ్రత్తగా వినియోగించాలి. రైతుల ప్రయోజనాలను కాపాడడంతో పాటు అందుబాటులో ఉన్న నీరు వ్యవసాయ సీజన్ మొత్తం సరిపడేలా చూడటం ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యం" అని మంత్రి స్పష్టం చేశారు. కృష్ణా, గోదావరి నదుల పరివాహక ప్రాంతాల్లో నిరంతర వర్షాలు కురవడం తెలంగాణకు అత్యంత కీలకమన్నారు. ఇటీవల వచ్చిన వరద ప్రవాహాలతో రెండు నదీ పరీవాహక ప్రాంతాల్లోని కొన్ని ప్రాజెక్టులకు కొంత ఉపశమనం లభించినప్పటికీ, జలాశయాల్లో నీటిమట్టాలు గణనీయంగా పెరగాలంటే ఎగువ పరివాహక ప్రాంతాల్లో వర్షాలు కొనసాగాల్సిన అవసరం ఉ ందన్నారు. అప్పుడే సాగునీటి సరఫరాపై మరింత స్పష్టత వస్తుందని చెప్పారు.

# ఫోర్త్ సిటీ భూ కేటాయింపులపై విచారణ జరపాలి

(మొదటి పేజీ తరువాయి)

సంస్థకు ఇంత విలువైన భూమిని ఏ ప్రాతిపదికన కేటాయించారని ఆయన ప్రశ్నించారు.

ఫోర్త్ సిటీ పరిధిలో ఇప్పటివరకు ప్రభుత్వం చేసిన అన్ని భూ కేటాయింపుల వివరాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. టెసెరాక్ట్ సంస్థకు భూమి కేటాయించేందుకు అనుసరించిన అర్హత ప్రమాణాలు, భూమి విలువ నిర్ధారణ, సంస్థ సామర్థ్యంపై నిర్వహించిన పరిశీలన వివరాలను ప్రజల ముందుంచాలని కోరారు.

ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు చెబుతున్న టెసెరాక్ట్ సంస్థకు అవసరమైన అనుమతులు, లైసెన్సులు ఉన్నాయా అనే విషయాన్ని ప్రభుత్వం స్పష్టం చేయాలని క్రిశాంక్ డిమాండ్ చేశారు. ఆ సంస్థ చైర్మన్‌ను యూఎస్-ఇండియా స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్ ఫోరం ఇండియా ఎగ్జిక్యూటివ్ లీడర్‌షిప్ బోర్డులోకి తీసుకునే ముందు ఎలాంటి పరిశీలన జరిగిందో కూడా వెల్లడించాలని కోరారు.

ఈ వ్యవహారంలో ప్రయోజనాల సంఘర్షణకు అవకాశం ఉందని ఆరోపించిన క్రిశాంక్, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నంత కాలం నిష్పక్షపాత విచారణ సాధ్యం కాదన్నారు. టెసెరాక్ట్ సంస్థకు చేసిన భూ కేటాయింపును రద్దు చేయడంతో పాటు స్వతంత్ర విచారణకు అవకాశం కల్పించేందుకు ముఖ్యమంత్రి పదవి నుంచి రేవంత్ రెడ్డి తప్పుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



# కేంద్ర విధానాలపై ఖమ్మంలో 'జైల్ భరో'

(మొదటి పేజీ తరువాయి)

పరిషత్ సెంటర్ నుంచి టూటౌన్ పోలీస్‌స్టేషన్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఇల్లందు క్రాస్‌రోడ్డులో రాస్తారోకో చేపట్టారు. పోలీసులు నాయకులను అదుపులోకి తీసుకోగా పలువురు కార్మికులు స్వచ్ఛందంగా అరెస్టయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కార్మిక కోడ్‌లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల ఉద్యోగ భద్రత, సమ్మె హక్కులకు భంగం కలిగించే విధానాలను విరమించాలని కోరారు. రైతుల పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని, పంట రుణాలు, ప్రకృతి వైపరీత్యాల నష్టపరిహారం, బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ రంగంలో ప్రతిపాదిస్తున్న మార్పులను వెనక్కి తీసుకోవాలని, వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌ను కొనసాగించాలని, గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పరిరక్షించాలని కోరారు. రైతులు, కార్మికుల హక్కులను కాపాడుకునేందుకు ఐక్య ఉద్యమాలను మరింత ఉ ధృతం చేస్తామని నాయకులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరరావు, బాగం హేమంతరావు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, బీఆర్ఎస్ నాయకుడు పగడాల నాగరాజుతో పాటు వివిధ కార్మిక, రైతు, మహిళా, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్‌లో 71 లక్షల ఓట్లపై ఉత్కంఠ

(మొదటి పేజీ తరువాయి)

మంది ఓటర్లు ఉండగా, సుమారు 70.8 లక్షల మందికి సంబంధించిన ఎన్యూమరేషన్ ఫారాలు అందుబాటులో లేని లేదా సేకరించలేని కేటగిరీలో ఉన్నట్లు తాజా గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇది మొత్తం ఓటర్లలో దాదాపు 21 శాతంగా ఉంది.

అన్‌కలెక్టబుల్‌గా గుర్తించిన వారిలో సుమారు 9.1 లక్షల మంది మరణించినవారు కాగా, 10.3 లక్షల మంది గైర్హాజరు లేదా ఆచూకీ లభించని వారుగా నమోదయ్యారు. మరో 43 లక్షల మంది శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు తరలిపోయినట్లు, 6.6 లక్షల మంది డూప్లికేట్ ఓటర్లుగా గుర్తించినట్లు సమాచారం. అయితే ఈ 70.8 లక్షల పేర్లన్నీ తుది జాబితా నుంచి తొలగిపోతాయని ఇప్పుడే నిర్ధారించలేం. పరిశీలన, ధ్రువీకరణ ప్రక్రియ పూర్తయిన తర్వాతే తుది సంఖ్య స్పష్టమవుతుంది.



గ్రేటర్ హైదరాబాద్‌లోనే 41.5 లక్షలు

ఎస్ఐఆర్‌లో అత్యధికంగా అన్‌కలెక్టబుల్ కేసులు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే నమోదయ్యాయి. హైదరాబాద్, మేడ్చల్--మల్కాజ్‌గిరి, రంగారెడ్డి జిల్లాల్లో కలిపి సుమారు 41.5 లక్షల మంది ఈ కేటగిరీలో ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నమోదైన 70.8 లక్షల మందిలో ఇది దాదాపు 58.6 శాతం కావడం గమనార్హం.అద్దె ఇళ్లలో నివసించే వారు తరచూ చిరునామాలు మార్చడం, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వెళ్లిపోవడం, ఇళ్లు మూసి ఉండటం, గేటెడ్ కమ్యూనిటీల్లో ఓటర్ల వివరాల సేకరణలో ఎదురైన ఇబ్బందులు, మరణించిన వారి పేర్లు జాబితాల్లో కొనసాగడం వంటి కారణాలతో పట్టణ ప్రాంతాల్లో అన్‌కలెక్టబుల్ కేసులు అధికంగా నమోదైనట్లు తెలుస్తోంది.

మరోవైపు ఓటర్ల వివరాల్లో వ్యత్యాసాలు కూడా పలు జిల్లాల్లో పెద్ద సంఖ్యలో వెలుగుచూశాయి. ఆదిలాబాద్‌లో 28.5 శాతం, నిజామాబాద్‌లో 27.4 శాతం, నిర్మల్‌లో 26.1 శాతం, మెదక్‌లో 24.6 శాతం, కామారెడ్డిలో 23.9 శాతం, సంగారెడ్డిలో 23.8 శాతం ఓటర్ల వివరాల్లో వ్యత్యాసాలు గుర్తించినట్లు సమాచారం.

ఎస్ఐఆర్ గడువు ముగియడంతో అధికారులు ఎన్యూమరేషన్ ఫారాల పరిశీలన, ధ్రువీకరణ తదుపరి ప్రక్రియపై దృష్టి సారించనున్నారు. ఈ నేపథ్యంలో అన్‌కలెక్టబుల్‌గా గుర్తించిన వారిలో ఎంతమంది పేర్లు తుది ఓటర్ల జాబితాలో ఉ ంటాయన్నది కీలకంగా మారింది

# శ్వేత సంపాదకీయం

**మంగళవారం 11-8-2026**

## జార్ఖండ్ ఆందోళనపై దృష్టి సారించాలి!

పరీక్ష ఏదైనా లీకులు సర్వ సాధారణం అవుతున్నాయి. పరీక్షలు రాసిన విద్యార్థులు నష్టపోతున్నారు. ఏడాదంతా కష్టపడి పరీక్ష రాసిన విద్యార్థుల భవిష్యత్ దెబ్బతింటోంది. కొందరు దగుల్బాజీలు కాసులకు కక్కుర్తి పడడంతో ఉజ్వల జీవితాన్ని విద్యార్థులు కోల్పోతున్నారు. మొన్నటి వరకు నీట్ గొడవ ముగిసిందనుకుంటే.. ఇప్పుడు జార్ఖండ గొడవ మొదలయ్యింది. ఇక్కడ ఉన్నది ఇండియా కూటమి ప్రభుత్వమే. సిఎం హేమంత్ సోరేన్ ప్రభుత్వం కూడా ఇందుకు బాధ్యత వహించాలి. అలాగే రాహుల్ కూడా దీనిపై సమాధానం చెప్పాలి. కేంద్రంలో హోంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని అంటున్న రాహుల్ ముందు జార్ఖం÷–డ్ వెళ్లి అక్కడి విద్యార్థులకు సమాధానం చెబితే బాగుండేది. పరీక్షలు ఏవైనా, ఎక్కడ లీకైనా పాలకులు బాధ్యత వహించాల్సిందే. కేంద్రంలో మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనీమా చేసిన తరవాత, పరీక్షల సంస్కరణలకు ఎన్‌డిఎ సర్కార్ నడుం బిగించింది. నందన్ నీలేకన్ నేతృత్వంలొ నిపుణుల కమిటీని వేసింది. లీకేజ్ వీరులపై చర్యలు తీసుకునేలా చట్టం తెచ్చింది. పదికోట్ల వరకు జరిమానా, పదేళ్ల వరకు జైలు శిక్ష విధించనున్నారు. ఇప్పుడు దీనిని ఉపయోగించి జార్ఖండ్ దోషులపై తొలి చర్యకు ఉపక్రమించాలి. ఇందుకోసం రాహుల్ కూడా పట్టుబట్టాలి. కేవలం అమిత్ షా రాజీనామా చేయాలన్న రాజకీయ డిమాండ్‌తో పార్లమెంట్‌ను అడ్డుకుంటూ విలువైన ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారు. పార్లమెంట్ నడవకుండా చేస్తున్నారు. దీనిపై ఇప్పటికే కేంద్రం చర్యలు తీసుకున్నందున, ఇక జార్ఖండ్‌పై రాహుల్ దృష్టిసారిస్తే మంచిది.మరోవైపు జార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 14వ ప్రిలిమినరీ పరీక్షలో ఆరోపణలు ఎదుర్కొంటున్న అవకతవకలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తు ప్రారంభించింది.

ఈ వ్యవహారంపై రాష్ట్ర సిఐడి నమోదు చేసిన కేసు ఆధారంగా గత వారం ఇది ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ నమోదు చేసింది. పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలకు హాజరైన అభ్యర్థులు చేస్తున్న ఆందోళనల నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. విద్యార్థులతో సుదీర్ఘంగా చర్చించిన అనంతరం, హేమంత్ సోరెన్ నేతృత్వంలోని జార్ఖండ్ ప్రభుత్వం నియామకాల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న అవకతవకలపై సిఐడి, ఇడి దర్యాప్తులకు అంగీకరించింది. విద్యార్థులతో జరిగిన సమావేశం అనంతరం మంత్రి సుదివ్య కుమార్ సోను మాట్లాడుతూ.. విద్యార్థులు లేవనెత్తిన డిమాండ్లలో దాదాపు 98 శాతం అంశాలను ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు. 2023, 2025 సంవత్సరాలకు సంబంధించిన బ్యాక్‌లాగ్ నియామక పరీక్షలతో పాటు 14వ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షను రద్దు చేయడానికి ప్రభుత్వం అంగీకరించిందని చెప్పారు. అయితే సర్వీస్ కమిషన్ కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవల్ పరీక్షను రద్దు చేయడం, అలాగే నియామక పరీక్షల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న అవకతవకలపై సిబిఐ దర్యాప్తు జరిపించాలన్న డిమాండ్‌ను ప్రభుత్వం అంగీకరించలేదు. మంత్రి సుదివ్య కుమార్ సోను ప్రకారం.. సిజిఎల్ పరీక్షను రద్దు చేయాలన్న డిమాండ్‌ను ప్రభుత్వం ఏకపక్షంగా అంగీకరించలేదని తెలిపారు. ఈ పరీక్ష హైకోర్టు, సుప్రీంకోర్టు ఆదేశాల పరిధిలో నిర్వహించబడినందున, ప్రభుత్వం స్వయంగా దానిని రద్దు చేయలేదని వివరించారు.

అయితే ప్రభుత్వం తమ డిమాండ్లలో 98 శాతం అంగీకరించిందన్న వాదనను నిరసన చేస్తున్న విద్యార్థులు తిరస్కరించారు. విద్యార్థులు ప్రభుత్వ ప్రతిపాదనపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ సోమవారం 'విధానసభ ఘెరావ్' నిర్వహించనున్నట్లు ప్రకటించారు. తమ ప్రధాన డిమాండ్ అయిన సిబిఐ దర్యాప్తును ప్రభుత్వం అంగీకరించలేదని విద్యార్థి నాయకులు పేర్కొన్నారు. తమ డిమాండ్ల లో 98 శాతం నెరవేర్చామని ప్రభుత్వం చెప్పడం వాస్తవానికి విరుద్ధమని వారు ఆరోపించారు. 13 పరీక్షలను రద్దు చేయాలని తాము డిమాండ్ చేయగా, ప్రభుత్వం కేవలం మూడు పరీక్షలను మాత్రమే రద్దు చేసిందని ఓ విద్యార్థి నాయకుడు పేర్కొన్నారు. అవకతవకలపై కేవలం సిఐడి దర్యాప్తుపైనే ఆధారపడటాన్ని కూడా విద్యార్థి నాయకులు విమర్శించారు. గతంలో సిఐఇడిపై పలు విషయాల్లో 'కప్పిపుచ్చే ప్రయత్నాలు' చేసిందనే ఆరోపణలు ఉన్నాయని వారు పేర్కొన్నారు. నియామక పరీక్షల్లో జరిగినట్లు ఆరోపిస్తున్న అవకతవకలపై నిజాలను వెలుగులోకి తీసుకురావడానికి, బాధ్యులను గుర్తించడానికి స్వతంత్ర దర్యాప్తు సంస్థతో విచారణ అవసరమని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వానికి తమ డిమాండ్లను శాంతి యుతంగా వివరించాలని విద్యార్థి నాయకులు సూచించారు.సర్వీస్ కమిషన్ 14వ ప్రిలిమినరీ పరీక్షలో అవకతవకల ఆరోపణలపై ఇడి రంగంలోకి దిగడంతో ఈ వ్యవహారం మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. ఒకవైపు ప్రభుత్వం ఇడి, సిఐడి దర్యాప్తులకు అంగీకరించగా, మరోవైపు విద్యార్థులు మాత్రం సిబిఐ వంటి స్వతంత్ర దర్యాప్తు కోరుతూ తమ ఆందోళన కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో విద్యార్థులకు న్యాయం జరిగేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాల్సి ఉంది. అవకతవకు కారకులైన వారిని ఊచలు లెక్క బెట్టేలా చేయాలి. అప్పుడే వారికి న్యాయం జరుగతుంది. అలాగే ఇతరులకు తగిన గుణపాఠం కలిగేలా కొత్త చట్టం ద్వారా చర్యలు తీసుకోవాలి.

## మెడికో ప్రియాంక డెడ్‌బాడీకి పోస్ట్‌మార్టమ్ పూర్తి

**తల్లిదండ్రులను పరామర్శించిన మంత్రి వాకిటి శ్రీహరి.. అండగా ఉంటామన్న రాజమండ్రి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



హైదరాబాద్,ఆగస్ట్10(ఆర్ఎన్ఎ): మెడికో ప్రియాంక మృతదేహానికి గాంధీ దవాఖానలో పోస్టుమార్టం పూర్తయింది. ప్రియాంక అంత్యక్రియలు సోమవారం మధ్యాహ్నం నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఏపీలోని రాజమహేంద్రవరంలో ఈనెల 3న దుండగులు మద్యం మత్తులో కారుతో ఢీకొట్టిన ఘటనలో గాయపడిన మెడికో ప్రియాంక ఆదివారం మధ్యాహ్నం మృతి చెందింది. బ్రెయిన్‌డెడ్‌తో ఆమె మృతిచెందినట్లు సికింద్రాబాద్‌లోని కిమ్స్ వైద్యులు ధ్రువీకరించారు. పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రియాంక మృతదేహాన్ని ప్రైవేట్ దవాఖాన నుంచి గాంధీ దవాఖానకు తరలించారు. దవాఖానలో చికిత్స పొందుతూ తిరిగి వస్తుందనుకున్న ప్రియాంక ఇక ఎప్పటికీ తిరిగిరాదని తెలిసి తల్లిదండ్రులు వెంకటేశ్, చంద్రకళ రోదనలు మిన్నంటాయి. స్వగ్రామం ఎక్లాస్‌పురం గ్రామం శోక సంద్రంలో మునిగిపోయింది. మెడికో విద్యార్థిని ప్రియాంక కేసుపై రాజమండ్రి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్పందించారు. రాజమండ్రి ఘటనపై ఎలాంటి ఒత్తిళ్లకు తావులేకుండా 3 గంటల్లోనే ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. సోమవారం గాంధీ ఆస్పత్రికి చేరుకున్న ఎమ్మెల్యే.. ప్రియాంక కుటుంబసభ్యులను ఓదార్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఈ కేసులో అలసత్వానికి తావులేదని.. లోతైన విచారణ పూర్తి చేసినట్లు చెప్పారు. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారన్నారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే ఇద్దరు నిందితులను రిమాండ్‌కు తరించామని, ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అమ్మాయిని వ్యక్తిత్వ హననం చేస్తూ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవద్దని హితవుపలికారు. సోషల్ మీడియాలో వస్తోన్న అపోహలు, తప్పుడు ప్రచారాలను ఎవరూ నమ్మవద్దన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. మరోవైపు హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రిలో.. ప్రియాంక మృతదేహానికి పోస్టుమార్టం పూర్తి కావడంతో గద్వాల్ జిల్లా అయిజా మండలం ఏక్లాస్‌పూర్‌కు ప్రియాంక డెడ్‌బాడీని కుటుంబసభ్యులు తరలించారు. తెలంగాణ మంత్రి వాకిటి శ్రీహరి, రాజమండ్రి అర్బన్ ఎమ్మెల్యే శ్రీనివాస్ గాంధీ ఆస్పత్రికి చేరుకుని.. ప్రియాంక తండ్రిని ఓదార్చారు. ప్రియాంక మృతదేహం వెంట ఏక్లాస్‌పూర్ గ్రామానికి రాజమండ్రి టీడీపీ అధ్యక్షుడు వెంకట రమణా చౌదరి వెళ్లనున్నారు. అలాగే ఏపీ మంత్రి టీజీ భరత్.. ప్రియాంక స్వగ్రామానికి వెళ్లనున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన రూ.20 లక్షల చెక్‌ను ప్రియాంక తండ్రికి మంత్రి అందజేయనున్నారు.




## గిరిజన ప్రాంతాల్లో భద్రత-- సంక్షేమానికి సమాన ప్రాధాన్యం

**గిరిజన రైతులకు మార్కెట్ సౌకర్యాల కల్పనపై దృష్టి**

**అడవుల సంరక్షణతో పాటు జీవనోపాధి అభివృద్ధికి చర్యలు**

**హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టీకరణ**

అమరావతి, ఆగస్టు 10 (డిజైనర్ టెక్ గురు ప్రతినిధి): గిరిజన ప్రాంతాల్లో ప్రజల భద్రత, అడవుల సంరక్షణ, గిరిజనుల సంక్షేమాన్ని సమన్వయంతో ముందుకు తీసుకెళ్తున్నట్లు రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ప్రజల రక్షణతో పాటు ప్రకృతి సంపద పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఆమె పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల్లో అక్రమ కార్యకలాపాలను అరికట్టేందుకు నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నామని హోంమంత్రి వెల్లడించారు. ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ డ్రోన్ల ద్వారా పర్యవేక్షణ చేపడుతున్నామని తెలిపారు. దీనివల్ల అడవుల్లో జరిగే అక్రమ కార్యకలాపాలను వేగంగా గుర్తించి చర్యలు తీసుకునే అవకాశం కలుగుతోందని చెప్పారు.

అడవుల పరిరక్షణతో పాటు గిరిజనుల జీవనోపాధి అభివృద్ధికి కూడా ప్రభుత్వం కట్టుబడి ఉందని అనిత పేర్కొన్నారు. గిరిజన రైతులు పండించే వ్యవసాయ, అటవీ ఉత్పత్తులకు మెరుగైన మార్కెట్ సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామని వివరించారు. వారి ఆదాయ వనరులు పెరగడం ద్వారా జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని అభిప్రాయపడ్డారు. గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు, భద్రతా చర్యలు రెండూ సమాంతరంగా కొనసాగాలని ప్రభుత్వం భావిస్తోందని ఆమె తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు భద్రతా వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు.పోలీసు శాఖకు తన బాధ్యతల్లో ప్రత్యేక స్థానం ఉందని, ప్రజల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని హోంమంత్రి స్పష్టం చేశారు. నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, సాంకేతిక ఆధారిత నిఘా వ్యవస్థల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజల భద్రత, అడవుల సంరక్షణ, గిరిజన సంక్షేమం అనే మూడు అంశాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లడం ప్రభుత్వ లక్ష్యమని అనిత పేర్కొన్నారు. సుస్థిర అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తామని ఆమె తెలిపారు.

## రేణుకాస్వామి హత్య కేసులో కీలక పరిణామం

**ఏ4 నిందితుడు ప్రదోశ్ అప్రూవర్‌గా మారేందుకు కోర్టులో పిటిషన్**

బెంగళూరు,ఆగస్ట్10(ఆర్ఎన్ఎ): కర్ణాటకలో సంచలనం సృష్టించిన చిత్రదుర్గ రేణుకాస్వామి హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఏ4 నిందితుడిగా ఉన్న ప్రదోశ్ అప్రూవర్‌గా మారేందుకు కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఆ పిటిషన్‌లో నటుడు దర్శన్‌కు వ్యతిరేకంగా పలు తీవ్రమైన ఆరోపణలను పిటిషన్ ద్వారా కోర్టుకు సమర్పించారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను బహిరంగంగా వెల్లడించేందుకు తాను సిద్ధంగా ఉన్నట్టు, తాను ఈ కేసులో ఇరుక్కోవడానికి దర్శన్ ఒత్తిడే కారణమని ఆయన ఇటీవల కోర్టుకు సమర్పించిన పిటిషన్‌లో పేర్కొన్నారు. పిటిషన్‌లో పేర్కొన్న వివరాల ప్రకారం.. హీరో దర్శన్ మొదట రేణుకాస్వామిని దూషించి ఆ తర్వాత కొట్టారని అంతేగాక చెప్పుతో కొట్టాలని పవిత్రగౌడకు దర్శన్ సూచించినట్లు ప్రదోశ్ ఆరోపించారు. అయితే రేణుకా స్వామిని హత్య చేయాలనే ఉద్దేశం తనకు లేదని, అక్కడ ఉన్న కొందరు రేణుకాస్వామిని చంపాలని నిర్ణయించుకున్నారని, దాడిని ఆపేందుకు తాను ప్రయత్నించినా ఎవరూ తన మాట వినలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. సంఘటన సమయంలో రేణుకాస్వామికి భోజనం, నీరు ఇచ్చింది తానేనని.. అనంతరం రేణుకాస్వామి మొబైల్ ఫోన్‌ను తీసుకుని పరిశీలించగా మరిన్ని వివరాలు బయటపడ్డాయని ప్రదోశ్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. అయితే.. ఈ కేసులో ప్రదోశ్‌తో పాటు మరో ఇద్దరు నిందితులు కూడా అప్రూవర్లుగా మారేందుకు సిద్ధమైనట్లు సమాచారం. అయితే వీరి అభ్యర్థనలను కోర్టు అంగీకరించాల్సి ఉంది. కోర్టు అనుమతి లభిస్తే కేసుకు సంబంధించిన మరిన్ని వివరాలు అధికారికంగా వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. ప్రదోశ్ పిటిషన్‌లో చేసిన ఆరోపణలు నిజమని కోర్టు ఇంకా నిర్ధారించలేదు. ఈ నేపథ్యంలో ఆయన వాంగ్మూలం, పిటిషన్‌లోని అంశాలు కేసు దర్యాప్తు, తదుపరి న్యాయ పక్రియలో ఎంతవరకు ప్రభావం చూపుతాయనేది ఆసక్తికరంగా మారింది. తాజా పరిణామాలతో ఈ కేసు మరోసారి తీవ్ర చర్చకు దారితీయగా దర్శన్‌కు మరిన్ని చిక్కులు తప్పేలా లేవు.

## తెలంగాణలో ముగిసిన సర్

73 లక్షల 95 వేల 954 ఓట్లు తొలంగించినట్లు సమాచారం

హైదరాబాద్,ఆగస్ట్10(ఆర్ఎన్ఎ): తెలంగాణలో ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ సర్ పక్రియలో 73 లక్షల 95 వేల 954 ఓట్లు తొలంగించినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో సోమవారం 'సర్' పక్రియ ముగియనుంది. ఇప్పటివరకు 2,64,30,494 ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పూర్తి అయింది. రాష్ట్రంలో మొత్తం ఓటర్లు 3,38,26,448 ఉన్నారు. తెలంగాణ వ్యాప్తంగా 78.14 శాతం డిజిటలైజేషన్ నమోదైంది. డిజిటలైజేషన్‌లో హైదరాబాద్ 58.58 శాతంతో చివరి స్థానంలో ఉంది. ఆ తర్వాత స్థానాల్లో మేడ్చల్ ? మల్కాజిగిరి 63.82 శాతం, రంగారెడ్డి 64.91 శాతం రికార్డయ్యింది. అత్యధిక డిజిటలైజేషన్‌తో యాదాద్రి భువనగిరి 94.30 తొలి స్థానంలో ఉంది. ఆ తర్వాత స్థానాల్లో మెదక్ 90.54 శాతం, సూర్యాపేట 90.43 శాతం డిజిటలైజేషన్ పూర్తి అయింది. కుమురం భీమ్ ఆసిఫాబాద్‌లో 89.45 శాతం, జగిత్యాలలో 89.60 శాతం పూర్తి అయింది.





# ప్రజల దీవెనలతో ఇంటింటా తెలుగుదేశం

## అభివృద్ధి కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటా: మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు

గజపతినగరం, ఆగస్టు 10 ప్రజల దీవెనలతో ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమం ఎంతో వైభవంగా జరుగుతుందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. గజపతినగరం నియోజక వర్గం గంట్యాడ మండలం లక్కీ డాం గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పూలు జల్లుతూ, నుదుట తిలకం దిద్దుతూ, హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల కాలంలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. గ్రామంలో వడ్రంగి పనివారల సమస్యలను తెలుసుకోవడంతో పాటు ప్రభుత్వం నుంచి అవసరమైన మేర సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ గ్రామానికి వచ్చినప్పుడు మీ సొంత బిడ్డగా ఆశీర్వదిస్తూ చూపిస్తున్న మీ ప్రేమ అభిమానాలు మనసును హత్తుకునే విధంగా ఉన్నాయన్నారు. గ్రామంలో కాలవ నిర్మాణంతో పాటు, సేరిపాలెం ఆలయం వద్ద రైతుల కోసం పది లక్షల రూపాయలతో ట్రాన్స్ఫార్మర్ కూడా ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. గ్రామాల అభివృద్ధి కి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు, యువ మంత్రి నారా లోకేష్ గారు అనేక నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అలాగే తాటిపూడి కాలువ నుండి నేరుగా రైతులకు నీరు అందించేందుకు కాలవలను పూడిక తీయించడం జరిగిందని పేర్కొన్నారు. మీ అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజా సేవ చేయటం కోసం పైడితల్లి నాయుడు మనవడిగా ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొప్పుల వేలమ సంఘం డైరెక్టర్ అల్లు విజయ్, గ్రామ మాజీ సర్పంచులు వాసిరెడ్డి సూరీడమ్మ, పవన్ కుమార్, తాటిపూడి చైర్మన్ కళ్ళెంపూడి జగన్నాథ రావు, పిఎసిఎస్ చైర్మన్ గుడి అప్పలనాయుడు, డైరెక్టర్ పరదేశి నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు కొండపల్లి భాస్కర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# 2047 లక్ష్యాల సాధనలో ప్రతి పౌరుడికీ భాగస్వామ్యం

**దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడూ భాగస్వామి కావాలి**

**"అనే నేను" కార్యక్రమంలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ**

విజయవాడ: ఆగస్టు 10, 2026.

దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడినీ భాగస్వామిగా చేస్తూ, అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలనే స్ఫూర్తిని ప్రజల్లో పెంపొందించేందుకు 'ఘుతీఅవతీం అఅ చీఫ్‌అశీఅ దీబఅశ్రీఁఅఅస్త్ర -- చూాఅవచీవఅబ" కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ సూచించారు.

స్వాతంత్ర్యం సిద్ధించి 79 సంవత్సరాలు పూర్తిచేసుకుని 80వ స్వాతంత్ర్య సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఆగస్టు 10 నుంచి 15వ తేదీ వరకు నిర్వహిస్తున్న 'ఘుతీఅవతీం అఅ చీఫ్‌అశీఅ దీబఅశ్రీఁఅఅస్త్ర -- చూాఅవచీవఅబ" కార్యక్రమంలో జిల్లా ప్రజలు పెద్దఎత్తున భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. దేశ నిర్మాణం అనేది ప్రభుత్వం ఒక్కదాని బాధ్యత కాదని, ప్రతి పౌరుడి భాగస్వామ్యం, బాధ్యత, కృషితోనే దేశం మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆయన పేర్కొన్నారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశం (వికసిత భారత్) లక్ష్యాన్ని సాధించేందుకు ప్రతి పౌరుడూ తన వంతు పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని తెలిపారు. "అనే నేను" కార్యక్రమం ద్వారా ప్రతి పౌరుడు దేశ నిర్మాణంలో తాను చేయగలిగే ఒక మంచి పనిని లేదా కృషిని సంకల్పంగా స్వీకరించాలని కలెక్టర్ సూచించారు. "దేశం కోసం నేను... నా వంతు కృషి చేస్తాను" అనే స్ఫూర్తితో ప్రజలు తమ బాధ్యతను చాటేలా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రజలు, అధికారులు, యువత, విద్యార్థులు, క్రీడాకారులు, కళాకారులు, ప్రముఖులు తదితరులు తమ దేశభక్తి, దేశ నిర్మాణంపై తమ ఆలోచనలు, భవిష్యత్ లక్ష్యాలను ప్రతిబింబించేలా 30 సెకన్ల "అనే నేను" వీడియోలను రూపొందించి సోషల్ మీడియాలో పోస్టు చేయాలని తెలిపారు. "అనే నేను" వీడియోలను సోషల్ మీడియాలో పోస్టు చేసే సమయంలో

**#PartnersInNationBuilding**
**#MyIndiaMyVision**
**#IndependenceDay2026**

అనే హ్యాష్‌ట్యాగ్‌లను తప్పనిసరిగా ఉపయోగించాలని, అలాగే **@APOfficialNews**ను ట్యాగ్ చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమం



ద్వారా దేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరి బాధ్యత, ఆశయం, దృక్పథం ప్రజలకు తెలియజేయడంతో పాటు యువతలో దేశభక్తి, సామాజిక బాధ్యత, ప్రజా భాగస్వామ్య స్ఫూర్తిని మరింత పెంపొందించాలని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆగస్టు 13 నుంచి 15వ తేదీ వరకు "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమాన్ని నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రతి ఇంటిపైనా జాతీయ పతాకాన్ని ఎగురవేసేలా ప్రజలను భాగస్వాములను చేయాలని అధికారులకు సూచించారు. జాతీయ జెండా ప్రతి ఇంటిపై రెపరెపలాడేలా చేసి, ప్రతి ఇంటినీ జాతీయ స్ఫూర్తికి ప్రతీకగా నిలపాలని కోరారు. పంద్రాగస్టు వేడుకలను కేవలం ఉత్సవంగా కాకుండా దేశభక్తి, జాతీయ ఐక్యత, బాధ్యత, దేశ నిర్మాణంపై ప్రజల్లో అవగాహన పెంపొందించే సందర్భంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలోని పాఠశాలల్లో "అనే నేను" కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులను చురుకుగా భాగస్వాములను చేయాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులు తమ భవిష్యత్ లక్ష్యాలు, దేశం పట్ల తమ ఆకాంక్షలు, దేశ నిర్మాణంలో తాము చేయాలనుకుంటున్న కృషి గురించి తెలియజేసేలా ప్రోత్సహించాలని తెలిపారు. ప్రతి పౌరుడి భాగస్వామ్యంతోనే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ అన్నారు. ప్రజలు, అధికారులు, యువత, విద్యార్థులు, క్రీడాకారులు, కళాకారులు, వివిధ రంగాల ప్రముఖులు, స్వచ్ఛంద సంస్థలు తదితరులు 'ఘుతీఅవతీం అఅ చీఫ్‌అశీఅ దీబఅశ్రీఁఅఅస్త్ర -- చూాఅవచీవఅబ" కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ప్రజా భాగస్వామ్య స్ఫూర్తితో విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. "దేశం కోసం నేను... నా వంతు కృషి చేస్తాను" అనే సంకల్పంతో ప్రతి పౌరుడు ముందుకు రావాలని, ఇంటింటా జాతీయ జెండా ఎగురవేస్తూ ప్రతి ఇంటా జాతీయ స్ఫూర్తిని నింపాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# ఎన్టీఆర్ జిల్లాలో ప్రత్యేక ఆధార్ సేవా శిబిరాలు

**ఆగస్టు 11 నుంచి 14 వరకు, ఆగస్టు 17 నుంచి 29 వరకు నిర్వహణ**

**... జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మశ.**

విజయవాడ: ఆగస్టు 10, 2026:

లిప్రజలకు ఆధార్ సంబంధిత సేవలను సులభంగా, వేగవంతంగా, పారదర్శకంగా అందించేందుకు ఎన్టీఆర్ జిల్లాలో ప్రత్యేక ఆధార్ సేవా శిబిరాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ తెలిపారులి.

జిల్లాలో ఎంపిక చేసిన స్వర్ణ గ్రామాలు, స్వర్ణ వార్డు కార్యాలయాలతో పాటు ఎంపిక చేయబడిన ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేక ఆధార్ సేవా శిబిరాలను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. ఈ శిబిరాలు 11.08.2026 నుంచి 14.08.2026 వరకు, 17.08.2026 నుంచి 29.08.2026 వరకు నిర్వహించబడతాయన్నారు. ప్రజలు తమ ప్రాంతానికి సమీపంలో అందుబాటులో ఉన్న ప్రత్యేక ఆధార్ శిబిరాలను సద్వినియోగం చేసుకొని, ఆధార్‌కు సంబంధించిన అవసరమైన సేవలను పొందవచ్చని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రత్యేక శిబిరాలలో కొత్త ఆధార్ నమోదు, ఆధార్‌లో పేరును సరిచేయడం/నవీకరించడం,

చిరునామా మార్పు, జనన తేదీ, మొబైల్ నంబర్, బయోమెట్రిక్ వివరాల నవీకరణ చేయడం జరుగుతుందన్నారు. 5 నుంచి 15 సంవత్సరాల మధ్య వయస్సుగల పిల్లలకు తప్పనిసరి బయోమెట్రిక్ అప్డేట్ చేయించాలన్నారు. 15 సంవత్సరాలు, అంతకంటే పైబడిన వారికి అవసరమైన బయోమెట్రిక్ నవీకరణ, ఇతర ఆధార్ సంబంధిత సవరణలు, నవీకరణ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. విద్యార్థుల ఆధార్ సంబంధిత సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, ఎంపిక చేసిన ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లోనే ప్రత్యేక ఆధార్ శిబిరాలు



నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తమ పిల్లల ఆధార్ వివరాలను పరిశీలించుకుని, అవసరమైన నవీకరణలు ఉంటే ఈ ప్రత్యేక శిబిరాలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఆధార్ సేవలను ప్రజలకు సకాలంలో, పారదర్శకంగా, సులభంగా అందించే విధంగా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. శిబిరాల నిర్వహణలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలు, సిబ్బంది సమన్వయం, సేవల నిర్వహణ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ఆధార్ నమోదు లేదా ఆధార్ వివరాల నవీకరణ అవసరమున్న ప్రతి పౌరుడు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ ప్రత్యేక ఆధార్ సేవా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ కోరారు. ఆధార్ వివరాలను సక్రమంగా, తాజా సమాచారంతో ఉంచుకోవడం ద్వారా ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు, ఇతర అవసరమైన సేవలను పొందడంలో ఇబ్బందులు లేకుండా ఉంటాయని ఆయన పేర్కొన్నారు.



# తెలుగుదేశం పార్టీలో ప్రతి ఒక్కరికి గుర్తింపు

**మై టిడిపి యాప్ యూజర్స్ కు అభినందనలు**

**మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు**

విజయనగరం, ఆగస్టు 10, తెలుగుదేశం పార్టీలో పని చేసిన ప్రతి ఒక్కరికి కూడా ప్రత్యేక గుర్తింపు కల్పించడం జరుగుతుందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. విజయనగరం మంత్రిగారి క్యాంప్ కార్యాలయం నందు గజపతినగరం నియోజకవర్గంలో మై టిడిపి యాప్ ఉపయోగించడంలో రెండవ స్థానం సాధించిన దత్తిరాజేరు మండలం, టీ బూర్జవలస కు చెందిన బెజవాడ ఈశ్వర్, ఐదవ స్థానం సాధించిన జామి మండలానికి చెందిన మట్టా జనార్ధన రావు లను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు అభినంది ంచారు. వీరికి మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయం నుండి వచ్చిన సైకిల్ మరియు టోపీలను అందజేశారు. తెలుగుదేశం పార్టీలోని ప్రతి విభాగం వారు పార్టీ కార్యక్రమాలను, విధి విధానాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని మంత్రి సూచించారు.



# గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

**కోటి ఏడు లక్షల రూపాయలు నిర్మించిన సిసి రోడ్లు డ్రైనేజీలు ప్రారంభం**

**డ్రైనేజీలు గ్రామ ప్రజలు శుభ్రంగా ఉంచాలి**

**మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు**

గజపతినగరం, ఆగస్టు 10, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. గజపతినగరం నియోజక వర్గం గంట్యాడ మండలం లక్కిడం గ్రామంలో కోటి ఏడు లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్లు మరియు డ్రైనేజీలను సోమవారం మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాలలో ప్రజల సౌకర్యార్థం సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైనేజీలు సక్రమంగా ఉండటం ద్వారా వర్షాకాలంలో మురుగునీరు నిల్వ ఉండటం జరగదన్నారు. గ్రామస్తులు సైతం వర్షాకాలంలో ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు, డ్రైనేజీలలో మురుగునీరు లేకుండా చూసుకోవాలని, చెత్తాచెదారాలు వేయకూడదని సూచించారు. తద్వారా దోమలు ఉండవని, వర్షాకాలంలో సైతం వ్యాధులు ప్రభలే అవకాశం ఉండదన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా లక్కీడాం గ్రామ అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని, ప్రజలు కూడా ప్రభుత్వానికి సహకరించాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచులు వాసిరెడ్డి సూరీడమ్మ, పవన్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు కొండపల్లి భాస్కర నాయుడు, పిఎసిఎస్ చైర్మన్ బూడి అప్పలనాయుడు, డైరెక్టర్ పరదేశి నాయుడు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అధికారులు ప్రజలకు భరోసాగా నిలవాలి

**పరిష్కరించిన ఫిర్యాదు తిరిగి పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలి**

**సత్వర, నాణ్యమైన పరిష్కారమే ప్రజల సంతృప్తికి కొలమానం**

**..జిల్లా కలెక్టర్ డా.లక్ష్మీశ**



విజయవాడ: ఆగస్టు 10, 2026. ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి, ఫిర్యాదుదారులకు భరోసా కల్పించాలని జిల్లా కలెక్టర్ డా.లక్ష్మీశ ఆదేశించారు. ప్రజలు తమ సమస్యలను ప్రభుత్వ యంత్రాంగంపై నమ్మకంతో పీజీఆర్ఎస్ ద్వారా తెలియజేస్తున్నందున, ప్రతి అర్జీని తమ సొంత సమస్యగా భావించి సత్వర, నాణ్యమైన పరిష్కారం అందించాలని సూచించారు. జిల్లా కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి జిల్లా కలెక్టర్ డా.లక్ష్మీశ ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు.

అనంతరం వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి పెండింగ్‌లో ఉన్న, ఇప్పటికే పరిష్కరించిన పీజీఆర్ఎస్ ఫిర్యాదులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల వారీగా ఫిర్యాదుల పరిష్కార పురోగతిని కలెక్టర్ పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న అర్జీలను నిర్దేశిత సమయంలోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గత వారం నుంచి పెండింగ్‌లో ఉన్న పీజీఆర్ఎస్ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించి క్లోజ్ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం ఉండకూడదని, ప్రతి అర్జీని పూర్తిగా పరిశీలించి సమస్యకు మూలకారణాన్ని గుర్తించి పరిష్కారం చూపాలని సూచించారు. అవసరమైన సందర్భాల్లో అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి పరిస్థితులను స్వయంగా పరిశీలించాలని, ఫిర్యాదుదారులతో మాట్లాడి వాస్తవ పరిస్థితులను తెలుసుకోవాలని ఆదేశించారు. సమస్య పరిష్కారానికి సంబంధం ఉన్న వ్యక్తులను ఒకచోట కూర్చోబెట్టి, వారి సమస్యలను పూర్తిగా తెలుసుకుని, వాస్తవ పరిస్థితులను గుర్తించి వీలైనంత వరకు అక్కడికక్కడే పరిష్కరించాలని ఆదేశించారు. ఒకసారి పరిష్కరించిన ఫిర్యాదు తిరిగి పునరావృతమయ్యే పరిస్థితి రాకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదు పరిష్కరించబడిందనే విషయాన్ని కేవలం అధికారిక ప్రక్రియగా చూడకుండా, ఫిర్యాదుదారుడు పూర్తిగా సంతృప్తి చెందే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు.

ఎరువుల సరఫరా, పంటల మార్పిడి, ఇంటర్‌క్రాపింగ్ తదితర అంశాలపై రైతులకు మరింత అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎంపీడీవోలు, మండల వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల సమస్యలను నేరుగా తెలుసుకోవాలని, అవసరమైన సూచనలు, సలహాలు అందించాలని సూచించారు. రైతులకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలు, వ్యవసాయ విధానాలు, సాగులో అనుసరించాల్సిన పద్ధతులపై అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ యంత్రాంగంపై మరింత నమ్మకం కలిగేలా అధికారులు పనిచేయాలని కలెక్టర్ సూచించారు. పీజీఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం, అలసత్వం ప్రదర్శించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ హెచ్చరించారు. ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచడం, నామమాత్రపు పరిష్కారాలు చూపించడం, సమస్యను పూర్తిగా పరిష్కరించకుండా అర్జీని క్లోజ్ చేయడం వంటి చర్యలను ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ప్రజలకు సత్వర, నాణ్యమైన సేవలు అందించడం ప్రతి అధికారి బాధ్యత అని పేర్కొన్నారు. సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో మొత్తం 178 అర్జీలను స్వీకరించినట్లు జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో ఎం. లక్ష్మీనరసింహ, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి జి. జ్యోతి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## సర్కిల్ రోడ్డు సౌకర్యం కల్పించాలని లబ్ధిదారుల విజ్ఞప్తి

పెబ్బేరు డీప్ పల్స్ ) ఆగష్టు 10: సర్కిల్ రోడ్డు సౌకర్యం లేకపోవడంతో నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం పెబ్బేరు ఎస్సై వెంకటేష్ గౌడ్ కు వినతి పత్రం అందజేసిన అనంతరం వారు మాట్లాడుతూ.. పట్టణంలో ప్రధాన రహదారులకు కనెక్టివిటీ లేకపోవడంతో వాహనదారులు తప్పనిసరిగా రాంగ్ రూట్‌లో ప్రయాణించాల్సి వస్తుందని తెలిపారు.దీంతో ప్రతిరోజూ చిన్న చిన్న ప్రమాదాలు జరుగుతూ, అప్పుడప్పుడు ప్రాణ నష్టం కూడా సంభవిస్తుందని ఆవేదన చెందారు.కావున వెంటనే అధికారులు స్పందించి సర్కిల్ రోడ్డు సౌకర్యాన్ని ఏర్పాటు చేసి, ప్రజల ప్రాణాలు కాపాడాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సాంబశివ,ప్రతాప్, శ్యామ్,నాగేష్,సాయి, వెంకటయ్య,క్రాంతి,దేవమ్మ, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ సమస్యలను తెలియజేసిన నాయకులు

గూడూరు (డీప్ పల్స్) ఆగష్టు 10: గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశం సునీల్ కుమార్ గారి ఆదేశాల మేరకు.మండల పార్టీ పెద్దలు ప్రముఖ పారిశ్రామికవేత్త మరియు మాజీ పెంచలకోన ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ తానంకి నానాజీ గారి ఆదేశాల మేరకు.మండల పార్టీ అధ్యక్షులు దువ్వూరు రాజశేఖర్ రెడ్డి గారి సూచనల మేరకు. తొణుకు మాల గ్రామపంచాయతీలోని విద్యుత్ సమస్యలను ాజు గారికి వివరించిన తొణుకుమాల, ఉడతవారి పార్లపల్లి, యోగేశ్వరునిపల్లి గ్రామాల తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు ాజు గారు స్పందించి తొరతగతిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# 31వ వార్డు బంజారా హిల్స్‌లో ఘనంగా తీజ్ పండుగ ప్రారంభం



యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు 10: బంజారా హిల్స్: గోర్ బంజారా, లంబాడి సమాజం యొక్క గొప్ప సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను చాటిచెప్పే పండుగల్లో అత్యంత ముఖ్యమైనది తీజ్ పండుగ అని నిర్వాహకులు పేర్కొన్నారు. బంజారా హిల్స్‌లోని 31వ వార్డులో తీజ్ పండుగ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. తీజ్ పండుగ అనగానే గోధుమలు, వాటి మొలకలు గుర్తుకు వస్తాయి. బంజారా సంప్రదాయంలో ఎంతో విశిష్టమైన ఈ పండుగను ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా జరుపుకుంటారు. తీజ్ పండుగకు కేవలం ఆధ్యాత్మిక ప్రాధాన్యత మాత్రమే కాకుండా, తరతరాలుగా వస్తున్న గోర్ బంజారా--లంబాడి సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించి, భావితరాలకు అందించడంలో కూడా ఎంతో గొప్ప ప్రాధాన్యత ఉంది. పూర్వీకుల నుంచి కొనసాగుతున్న ఆచారాలు, సంప్రదాయాలను నేటి తరం తెలుసుకుని, భవిష్యత్ తరాలు కూడా వాటిని కొనసాగించేలా చేయడం ఈ పండుగ ప్రధాన ఉద్దేశాల్లో ఒకటి. అలాగే తీజ్ పండుగ సందర్భంగా వర్షాలు సమృద్ధిగా కురవాలని, ప్రకృతి పచ్చదనంతో కళకళలాడాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని కోరుకుంటూ తీజ్ పండుగను ప్రతి ఏటా శ్రావణ మాసంలో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. తీజ్ పండుగలో భాగంగా ముందుగా గోధుమలు, శనగలను నానబెట్టి, అనంతరం వాటిని బుట్టల్లో చల్లి మొలకలు వచ్చేలా పెంచడం ఒక ముఖ్యమైన సంప్రదాయం. ఈ మొలకలను పవిత్రంగా భావిస్తూ తొమ్మిది రోజుల పాటు మహిళలు, యువతులు భక్తిశ్రద్ధలతో తీజ్ వేడుకలను నిర్వహిస్తారు.

అదే విధంగా 31వ వార్డు బంజారా హిల్స్‌లో తీజ్ పండుగకు శ్రీకారం చుడుతూ మొదటి బుట్టలో నానబెట్టిన గోధుమలు, శనగలను చల్లి మొలకల కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా ప్రారంభించారు. దీంతో తొమ్మిది రోజుల తీజ్ పండుగ వేడుకలకు శ్రీకారం చుట్టారు. తీజ్ పండుగ బంజారా సమాజంలోని ఐక్యత, భక్తి, ప్రకృతిపై ఉన్న గౌరవం, పూర్వీకుల సంప్రదాయాల పట్ల ఉన్న నిబద్ధతకు ప్రతీకగా నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఈ పండుగ ద్వారా బంజారా సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలను కాపాడటంతో పాటు వాటిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో 31వ వార్డు కౌన్సిలర్ సుమయ్య తబస్సుం షఫీక్ అహ్మద్, మాజీ కౌన్సిలర్ బానోత్ వెంకట్ నర్సింహ నాయక్, ఘుగ్లోత్ వెంకన్న, బానోత్ సంతోష్, నునావత్ మహేందర్, బానోత్ జ్యోతి, బానోత్ లలిత, బానోత్ సరోజ, బానోత్ అనుషా, ఘుగ్లోత్ రాధ, బానోత్ లక్ష్మీ, ఘుగ్లోత్ దిందల్, బానోత్ చత్రు, బానోత్ సోమయ్య, బానోత్ భీమా తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వం రెండేళ్ల పాలన- ఇంటింటి ప్రచార కార్యక్రమం

గూడూరు ఆగష్టు 10 : గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశం సునీల్ కుమార్ గారి ఆదేశాల మేరకు, తెలుగుదేశం పార్టీ పెద్దలు ప్రముఖ పారిశ్రామికవేత్త మరియు మాజీ పెంచలకోన ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ తానంకి నానాజీ గారి సూచనల మేరకు, చిల్లకూరు మండల పార్టీ అధ్యక్షులు దువ్వూరు రాజశేఖర్ రెడ్డి గారి సారథ్యంలో చిల్లకూరు మండలం తొణుకు మాల పంచాయతీలో ప్రభుత్వం రెండేళ్ల పాలన అభివృద్ధి కార్యక్రమాలు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తూ ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చిన తెలుగుదేశం పార్టీ నాయకులు.. ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షులు మేకల కుమార్, యూనిట్ 27 ఇంచార్జ్ అరిపినేటి విజయభాస్కర్, తొణుకు మాల మాజీ సర్పంచ్ బొమ్మిళ త్రివిక్రమ్, గ్రామ పార్టీ అధ్యక్షులు గంగిపాక వెంకటయ్య, ఉపాధ్యక్షులు కావాలి వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి రాగి చంద్రయ్య, బూత్ కన్వీనర్ గోవింద్ సురేష్, బూత్ కో కన్వర్ మధు,వినయ్ మొగిలిగుంట, మస్తానయ్య, వాసు, జీ.పురేందర్, మరియు తొణుకు మాల యూత్ పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.




## ఉరవకొండలో దగా DSCపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ భారీ ర్యాలీ

ఉరవకొండ ఆగష్టు 10 : నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి గారు అలాగే రాష్ట్ర విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ యువనేత వై ప్రణయ్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఈ ర్యాలీ నిర్వహించారు. ఙూజ--2025 నియామకాల్లో జరిగిన అక్రమాలు, అవకతవకలపై సీబీఐ విచారణ జరపాలని, ఈ వ్యవహారానికి బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉరవకొండ భారీ శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఉరవకొండ పంచాయతీ ఆఫీస్ నుంచి ప్రారంభమైన తహసిల్దార్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ ర్యాలీలో జిల్లా అధికారి వీరన్న పార్టీ నాయకులు, యువజనులు, విద్యార్థులు, మహిళలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఙూజ అక్రమాలపై తమ నిరసనను వ్యక్తం చేశారు.




## 12న శ్రీ చౌడేశ్వరిదేవి జన్మదిన ఉత్సవాలు

పెబ్బేరు ఆగష్టు 10: పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని పిజెపి క్యాంప్ దగ్గర వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి జన్మదిన ఉత్సవాలను ఈ నెల 12న ఘనంగా నిర్వహిస్తున్నామని తోగుటవీర క్షత్రియ సేవాసంఘం సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా ఆలయంలో అభిషేకం, అలంకరణ,కుంకుమార్చన, బోనము అలంకరణ,పల్లకి సేవ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఆంజనేయస్వామి ఆలయం నుండి అమ్మవారి విగ్రహ ఊరేగింపు ఆలయం వరకు భజన బృందాలు,బ్యాండ్ మేళంతో అత్యంత వైభవంగా సాగుతుందని తెలిపారు. కేశవపూరు చిన్నారాములు కుటుంబ సభ్యులు తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేస్తున్నారని,ఈ ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# ధైర్యానికి, సామాజిక సమానత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

## టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

హైదరాబాద్, ఆగస్టు 10:

**అణగారిన వర్గాల హక్కులు, సామాజిక సమానత్వం కోసం పోరాడిన గొప్ప యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ధైర్యసాహసాలకు, ప్రజల ఆత్మగౌరవానికి పాపన్న గౌడ్ ప్రతీకగా నిలిచారని కొనియాడారు.**




సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ ధర్మ పరిపాలన సంస్థ, జై గౌడ్ ఉద్యమం జాతీయ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకల్లో మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పాపన్న గౌడ్ కేవలం యోధుడు మాత్రమే కాదని, అణగారిన ప్రజల హక్కుల కోసం పోరాడిన ప్రజా నాయకుడని పేర్కొన్నారు. సామాన్య ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు కృషి చేయడంతో పాటు ఆనాటి సామాజిక, ఆర్థిక అసమానతలను సవాల్ చేసి ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపారని తెలిపారు. అన్యాయాన్ని ఎదిరించడం, ప్రజల పక్షాన నిలబడి పోరాడటం, సమాజంలో సమానత్వ స్థాపనకు కృషి చేయడం పాపన్న గౌడ్ జీవితం నుంచి నేర్చుకోవాల్సిన అంశాలని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఆయన ధైర్యం, నాయకత్వ లక్షణాలు, ప్రజా సంక్షేమం పట్ల చూపిన నిబద్ధత నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. చరిత్రలో ఎన్నో గొప్ప పోరాటాలు జరిగినప్పటికీ, వాటికి నాయకత్వం వహించిన అనేక మంది మహనీయులకు తగిన గుర్తింపు లభించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి మహనీయుల చరిత్రను, వారు సమాజానికి అందించిన సేవలను వెలుగులోకి తీసుకురావాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రను భావితరాలకు అందించడంతో పాటు ఆయన ఆశయాలను ఆచరణలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత పాపన్న గౌడ్ జీవిత చరిత్రను అధ్యయనం చేసి ఆయన ధైర్యం, ఆత్మగౌరవం, నాయకత్వ లక్షణాలను స్ఫూర్తిగా తీసుకోవాలని మహేష్ కుమార్ గౌడ్ సూచించారు.

# బీసీ బిడ్డ పరిశ్రమ పెడితే వేధింపులా?

### వట్టే జానయ్య యాదవ్‌పై వేధింపులు ఆపాలి: మాజీ ఐఏఎస్ చిరంజీవులు

### ఆర్థిక అవకాశాలతో పాటు రాజకీయ ప్రాతినిధ్యంలోనూ బీసీలకు న్యాయం జరగాలి

హైదరాబాద్, ఆగస్టు 10 (మన దీపం):

**సమాజంలో జనాభాపరంగా గణనీయమైన సంఖ్యలో ఉన్న బీసీలకు వ్యాపార, పారిశ్రామిక రంగాలతో పాటు రాజకీయ రంగంలోనూ సముచిత అవకాశాలు, ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందని మాజీ ఐఏఎస్ అధికారి టి. చిరంజీవులు అన్నారు. బీసీ వర్గానికి చెందిన వట్టే జానయ్య యాదవ్ రైస్‌మిల్లు ఏర్పాటు చేసుకుని వ్యాపారం చేసుకుంటుంటే ఆయనను వేధింపులకు గురిచేయడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు.**




బీసీ ఇంటెలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన "బీసీల హక్కుల సాధనకై సామాజిక న్యాయ పోరాటం" సదస్సులో చిరంజీవులు మాట్లాడారు. సమాజంలో అన్ని వర్గాలకు సమాన అవకాశాలు లభించినప్పుడే నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. "ఒక బీసీ బిడ్డ మిల్లు పెట్టుకుంటే ఇంతగా వేధించాల్సిన అవసరం ఏమిటి? ఏం న్యాయం ఇది?" అని ఆయన ప్రశ్నించారు. వట్టే జానయ్య యాదవ్ విషయంలో జరుగుతున్న పరిణామాలను బీసీ సమాజం సామాజిక న్యాయం కోణంలో పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. నల్లగొండ జిల్లాలో రైస్‌మిల్లుల యాజమాన్యంలో సామాజిక వర్గాల మధ్య తీవ్ర అసమానతలు ఉన్నాయని చిరంజీవులు పేర్కొన్నారు. జిల్లాలో సుమారు వెయ్యి మిల్లులు ఉంటే వాటిలో దాదాపు 950 మిల్లులు అగ్రవర్ణాలకు చెందినవారి చేతుల్లోనే ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ గణాంకాలను ప్రస్తావిస్తూ, బీసీలు పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

**జనాభాకు తగ్గ రాజకీయ ప్రాతినిధ్యం ఏది?**

నల్లగొండ ప్రాంతంలో యాదవుల జనాభా సుమారు 12 శాతం, గౌడ సామాజికవర్గ జనాభా దాదాపు 10 శాతం ఉందని చిరంజీవులు పేర్కొన్నారు. ఇంత పెద్ద సంఖ్యలో జనాభా ఉన్నప్పటికీ చట్టసభల్లో ఆయా వర్గాలకు వారి జనాభాకు అనుగుణమైన రాజకీయ ప్రాతినిధ్యం ఎందుకు దక్కడం లేదని ప్రశ్నించారు. "ఎంపీలు, ఎమ్మెల్యేలు కావాల్సింది వాళ్లు కాదా? జనాభాలో వాటా ఉన్నప్పుడు అధికారంలోనూ వాటా ఉండాలి కదా?" అని ప్రశ్నించారు. బీసీలు కేవలం ఓటర్లుగా మిగిలిపోకుండా విధాన నిర్ణయాల్లో భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందన్నారు. నల్లగొండ జిల్లాలో యాదవులు, గౌడలు సహా బీసీ సామాజిక వర్గాలు ఐక్యంగా తమ హక్కులు, అవకాశాలు, రాజకీయ ప్రాతినిధ్యం కోసం ప్రజాస్వామ్యబద్ధంగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. బీసీలకు సంక్షేమ పథకాలు అందించడం మాత్రమే సామాజిక న్యాయం కాదని, విద్య, ఉపాధి, వ్యాపారం, పరిశ్రమలు, ఆర్థిక వనరులు, రాజకీయ అధికారం వంటి అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించినప్పుడే సామాజిక న్యాయానికి సంపూర్ణ అర్థం వస్తుందని సదస్సులో వక్తలు అభిప్రాయపడ్డారు.

# డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల ప్రారంభోత్సవంలో అధికార-ప్రతిపక్షాల మధ్య వాగ్వాదం

## కేసీఆర్‌కు క్రెడిట్ ఇవ్వాలంటూ పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్

హైదరాబాద్, ఆగస్టు 10:

**కమలాపూర్ మండలంలో లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ కార్యక్రమం సోమవారం ఉద్రిక్తతకు దారితీసింది. ఈ ఇళ్లు ఎవరి హయాంలో నిర్మించారన్న అంశంపై అధికార, ప్రతిపక్ష నేతల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. కార్యక్రమానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ హాజరైన సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ ఇళ్లు పూర్తిగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలోనే మంజూరై, నిర్మాణం పూర్తయినవని ఆయన స్పష్టం చేశారు. అయితే మంత్రులు చేసిన వ్యాఖ్యలు వాస్తవాలను వక్రీకరించేలా ఉన్నాయని ఆయన ఆరోపించారు.**



"ఈ పథకానికి అసలు రూపకల్పన, నిధుల మంజూరు, నిర్మాణం అన్నీ కేసీఆర్ ప్రభుత్వంలోనే జరిగాయి. అందుకే ఈ క్రెడిట్ ఆయనకే దక్కాలి" అని కౌశిక్ రెడ్డి గట్టిగా పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలతో అక్కడే ఉన్న అధికార పార్టీ నేతలు స్పందించడంతో ఇరువర్గాల మధ్య మాటల యుద్ధం చోటుచేసుకుంది. మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వమే ప్రస్తుతం ఈ ఇళ్లను ప్రజలకు అందిస్తున్నదని పేర్కొనగా, బీఆర్ఎస్ నేతలు వెంటనే అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో కార్యక్రమ వేదికపై కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. తరువాత మీడియాతో మాట్లాడిన కౌశిక్ రెడ్డి, రాజకీయ విమర్శలకు వేదికగా అభివృద్ధి కార్యక్రమాలను మార్చకూడదని సూచించారు. లబ్ధిదారుల సమస్యలపై దృష్టి పెట్టకుండా క్రెడిట్ రాజకీయాలు చేయడం సరికాదని ఆయన విమర్శించారు. డబుల్ బెడ్‌రూమ్ కాలనీల్లో డ్రైనేజీ, రహదారులు, విద్యుత్ వంటి మౌలిక వసతుల సమస్యలు ఇంకా ఉన్నాయని ఆయన తెలిపారు. ఇళ్లను ప్రారంభించి వెళ్లిపోవడం కాకుండా పూర్తి సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఇంకా పెండింగ్‌లో ఉన్న ఇళ్ల నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని ఆయన కోరారు.



# ఆదర్శ అధ్యాపకుడు ప్రొ. కె. మధుసూదన్ రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 10 (మన దీపం):

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో రాజనీతి శాస్త్ర ఆచార్యుడిగా, డీన్‌గా, ప్రధానాచార్యుడిగా వివిధ బాధ్యతలు నిర్వర్తించి ఎందరో విద్యార్థులకు ఆదర్శంగా నిలిచిన ప్రొ. కె. మధుసూదన్ రెడ్డి గొప్ప మానవతావాది అని ఈవీ రెడ్డి విద్యాసంస్థల ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ గింజల రమణారెడ్డి, ఎంఎస్ విద్యాసంస్థల చైర్మన్ పందిరి నాగిరెడ్డి, సీఈవో ఎస్.ఎస్. రావు అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని నిజాం క్లబ్‌లో నిర్వహించిన ప్రొ. కె. మధుసూదన్ రెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో వారు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యారంగానికి ఆయన అందించిన సేవలను, విద్యార్థులను తీర్చిదిద్దడంలో చూపిన అంకితభావాన్ని ఈ సందర్భంగా వారు స్మరించుకున్నారు. కార్యక్రమంలో అంజయ్య, గోపి రాథోడ్, బాబు నాయక్, అధ్యాపకులు రంగారావు తదితరులు పాల్గొన్నారు.



# కిరాణా అండ్ ఫ్యాన్సీ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా వెంపటి రమేష్

### ప్రధాన కార్యదర్శిగా పాలవరపు నరసింహారావుకోశాధికారిగా చల్లా విశ్వనాథం ఏకగ్రీవ ఎన్నిక

సూర్యాపేట: 11 ఆగస్టు (మన దీపం)

కిరాణా అండ్ ఫ్యాన్సీ మర్చంట్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. జిల్లా కేంద్రంలోని కిరాణా అండ్ ఫ్యాన్సీ మర్చంట్స్ అసోసియేషన్ భవన్‌లో ఆదివారం నిర్వహించిన ఎన్నికల్లో సంఘ నూతన అధ్యక్షుడిగా వెంపటి రమేష్, ప్రధాన కార్యదర్శిగా పాలవరపు నరసింహారావు విజయం సాధించారు. కోశాధికారిగా చల్లా విశ్వనాథం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పదవులకు ఎన్నికలు నిర్వహించగా సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అధ్యక్ష పదవికి వెంపటి రమేష్, బొమ్మిడి అశోక్ పోటీ పడ్డారు. వెంపటి రమేష్‌కు 121 ఓట్లు రాగా, బొమ్మిడి అశోక్‌కు 75 ఓట్లు లభించాయి. దీంతో వెంపటి రమేష్ 46 ఓట్ల మెజారిటీతో అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శి పదవికి పాలవరపు నరసింహారావు, వెన్న నరేష్‌రెడ్డి పోటీ చేశారు. పాలవరపు నరసింహారావుకు 144 ఓట్లు లభించగా, వెన్న నరేష్‌రెడ్డికి 50 ఓట్లు వచ్చాయి. దీంతో పాలవరపు నరసింహారావు 94 ఓట్ల భారీ మెజారిటీతో ప్రధాన కార్యదర్శిగా విజయం సాధించారు. కోశాధికారి పదవికి చల్లా విశ్వనాథం ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో సభ్యులు ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వెంపటి రమేష్, ప్రధాన కార్యదర్శి పాలవరపు నరసింహారావు మాట్లాడుతూ తమపై విశ్వాసం ఉంచి గెలిపించిన సంఘ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కిరాణా, ఫ్యాన్సీ వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సంఘం తరఫున నిరంతరం కృషి చేస్తామని చెప్పారు. సభ్యుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. చిన్న, పెద్ద వ్యాపారులనే తేడా లేకుండా ప్రతి సభ్యుడికి సంఘం అండగా ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వ్యాపార రంగంలో ఎదురవుతున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని, సభ్యులందరినీ కలుపుకొని సంఘాన్ని ఐక్యంగా ముందుకు తీసుకెళ్తామని నూతన కార్యవర్గ ప్రతినిధులు పేర్కొన్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం విజేతల మద్దతుదారులు, సంఘ సభ్యులు స్వీట్లు పంచుకొని బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన ప్రతినిధులను పలువురు వ్యాపారులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల నిర్వహణ అధికారిగా నీలా శ్రీనివాస్ వ్యవహరించగా, సహాయకులుగా మహేందర్కర్ వెంకట్రావు, సంకురశెట్టి చంద్రశేఖర్, యామ సుధాకర్, బిక్కుమల్ల సంతోష్ ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు, కిరాణా, ఫ్యాన్సీ వ్యాపారులు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ షాపులకు బహిరంగ వేలం

### 19న వేలం నిర్వహణ.. 18 వరకు దరఖాస్తుల స్వీకరణ

### మున్సిపల్ కమిషనర్ హన్మంత్ రెడ్డి

సూర్యాపేట, ఆగస్టు 10:

సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో ఖాళీగా ఉన్న పలు మున్సిపల్ షాపులను బహిరంగ వేలం ద్వారా అద్దెకు ఇవ్వనున్నట్లు మున్సిపల్ కమిషనర్ సీహెచ్ హన్మంత్ రెడ్డి తెలిపారు. పాత మున్సిపల్ కార్యాలయంలోని గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్‌లో ఉన్న షాపులతో పాటు స్వామి వివేకానంద షాపింగ్ కాంప్లెక్స్, కిషన్‌గంజ్ కూరగాయల మార్కెట్, అలంకార్ థియేటర్ ఎదురుగా ఉన్న మున్సిపల్ షాపులకు వేలం నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆసక్తి గల వ్యక్తులు మున్సిపల్ కార్యాలయ పని వేళల్లో రూ.50 చెల్లించి దరఖాస్తు ఫారం పొందవచ్చని తెలిపారు. నిబంధనలు, షరతులకు లోబడి పూర్తి చేసిన దరఖాస్తులను ఆగస్టు 18వ తేదీ సాయంత్రం 5 గంటల్లోగా మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. ఆగస్టు 19వ తేదీ ఉదయం 11 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు కమిషనర్ వెల్లడించారు. వేలానికి సంబంధించిన పూర్తి వివరాల కోసం కార్యాలయ పని వేళల్లో మున్సిపల్ రెవెన్యూ విభాగాన్ని సంప్రదించాలని సూచించారు.



## స్నేహంగా ఉండే భాగస్వామితోనే పెళ్లి

**: సారా టెండుల్కర్**

టీమిండియా దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండుల్కర్ కుమార్తె సారా టెండుల్కర్ వ్యక్తిగత జీవితం గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. తాను కోరుకున్న లక్షణాలు ఉన్న వ్యక్తి తారసపడేంత వరకు పెళ్లి చేసుకోనని స్పష్టం చేసింది. తన తల్లిదండ్రుల మధ్య బలమైన స్నేహ బంధం ఉందని.. అదే వారి అన్యోన్య దాంపత్యానికి పునాది అని పేర్కొంది. కాగా సచిన్ టెండుల్కర్ కెరీర్ తొలి నాళ్లలోనే డాక్టర్ అంజలితో ప్రేమలో పడ్డాడు. క్రికెటర్‌గా నిలదొక్కుకున్న తర్వాత ఇరుకుటుంబాలను ఒప్పించి ఆమెను పెళ్లి చేసుకున్నాడు. వయసులో సచిన్ కంటే అంజలి ఆరేళ్లు పెద్ద. అయితే, ఇదేమీ వారి ప్రేమకు అడ్డంకి కాలేదు. ముప్పై ఏళ్లకు పైగా వివాహ బంధంలో కొనసాగుతున్న సచిన్- అంజలి నేటికీ ఎంతో అన్యోన్యంగా ఉంటూ.. కపుల్ గోల్స్ సెట్ చేస్తున్నారు. వీరి ప్రేమకు గుర్తుగా తొలుత కుమార్తె సారా.. ఆ తర్వాత అర్జున్ జన్మించారు. సారా న్యూట్రీషనిస్ట్. అదే విధంగా మెడల్, కంటెంట్ క్రియేటర్‌గా కొనసాగుతూ.. వెల్‌నెస్ బిజినెస్‌లోనూ అడుగుపెట్టింది. మరోవైపు.. అర్జున్ క్రికెటర్‌గా అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నాడు. అయితే, అక్క సారా కంటే ముందే అర్జున్ పెళ్లి పీటలెక్కాడు. ప్రముఖ వ్యాపార కుటుంబానికి చెప్పిన సానియా చందోక్‌తో ఈ ఏడాది పెళ్లి బంధంలో అడుగుపెట్టాడు. అయితే, 28 ఏళ్ల సారా ఇప్పటికీ సింగిల్‌గానే ఉంది. ఈ నేపథ్యంలో తాజాగా వోగ్ ఇండియాతో మాట్లాడిన సారా టెండుల్కర్ తన కాబోయే భర్త ఎలా ఉండాలన్న అంశంపై స్పందించింది. “నా తల్లిదండ్రులు భార్యాభర్తలు అవడానికంటే ముందు మంచి స్నేహితులు. ఇంట్లో వాళ్లిద్దరి సరదాగా గొడవపడుతూ ఉంటారు. వారిద్దరిని చూస్తే ముచ్చటేస్తుంది. వారి బంధం అత్యద్భుతంగా అనిపిస్తుంది. నాకు కూడా అలా స్నేహంగా ఉండే భాగస్వామి రావాలని కోరుకుంటున్నా. నా ప్రాణ స్నేహితులంతా నా సోల్‌మేట్స్ అనే చెప్తాను. అయితే, నా పార్ట్‌నర్‌ను రొమాంటిక్ సోల్‌మేట్‌గా చూస్తాను” అని సారా పేర్కొంది.


## అవకాశం వస్తే వదులుకుంటానా?: భువీ

టీమిండియా వెటరన్ పేసర్ భువనేశ్వర్ కుమార్ తన అంతర్జాతీయ క్రికెట్ రీఎంట్రీపై మరోసారి కీలక వ్యాఖ్యలు చేశాడు. వన్డే ప్రపంచకప్-2027 కోసం సెలక్టర్ల నుంచి పిలుపు వస్తే, తిరిగి జాతీయ జట్టు తరపున ఆడేందుకు సిద్ధంగా ఉన్నానని భువీ తెలిపాడు. కాగా 36 ఏళ్ల భువనేశ్వర్ ప్రస్తుతం అద్భుతమైన ఫామ్‌లో




ఉన్నాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వరుసగా రెండు టైటిల్స్‌ను సొంతం చేసుకోవడంలో ఈ యూపీ పేసర్‌ది కీలక పాత్ర. ఈ ఏడాది సీజన్‌లో 16 మ్యాచ్‌లు ఆడి 28 వికెట్లతో భువీ సత్తాచాటాడు. దీంతో అతడిని తిరిగి జాతీయ జట్టులోకి తీసుకోవాలన్న డిమాండ్లు ఎక్కువయ్యాయి. రవిచంద్రన్ అశ్విన్, రవి శాస్త్రి, దినేష్ కార్తీక్ వంటి దిగ్గజ క్రికెటర్లు సైతం భువీని ఎంపిక చేయాలని సెలక్టర్లకు సూచించారు. ఈ క్రమంలోనే భువనేశ్వర్ కుమార్ కూడా రీఎంట్రీ ఇచ్చేందుకు తను రెడీగా ఉన్నానని చెప్పుకొచ్చాడు. “జాతీయ జట్టు సెలెక్టర్ల నుంచి పిలుపు వస్తే నేను ఎందుకు కాదంటాను? భారత్ తరపున ఆడేందుకు నేను ఎల్లప్పుడూ సిద్ధమే. కానీ నా చేతుల్లో లేని విషయం గురుంచి ఎక్కువ నేను ఆలోచించను. నన్ను తీసుకోవాలా లేదా అన్నది సెలక్టర్ల నిర్ణయంపై ఆధారపడి ఉటుంది. అయితే నా శరీరం అలిసిపోయేంతవరకు క్రికెట్ ఆడుతూనే ఉంటాను. అందుకే యూపీ టీ20 లీగ్ ఆడేందుకు ఇక్కడికి వచ్చాను. అంతేతప్ప మెరుగ్గా రాణించి ఎవరినో ఆకట్టుకోవాలని అయితే ఇక్కడికి రాలేదు. ఐపీఎల్‌లో కూడా అంతే. జట్టు కోసం రాణించి మ్యాచ్‌లు గెలవాలన్నదే నా లక్ష్యం.






# సర్ఫరాజ్ రీఎంట్రీ

**శ్రీలంకతో టెస్ట్ సిరీస్‌కు ఎంపిక.. సాయి సుదర్శన్ స్థానంలో జట్టులోకి**

## నెం.3 స్థానం కోసం పడిక్కల్, గిల్ పోటీ

శ్రీలంక పర్యటనకు ముందు భారత టెస్ట్ జట్టులో కీలక మార్పు చోటుచేసుకుంది. యువ ఆటగాడు బి. సాయి సుదర్శన్ గాయం కారణంగా సిరీస్‌కు దూరమవడంతో అతని స్థానంలో మిడిలార్డర్ బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్‌ను సెలక్టర్లు ఎంపిక చేశారు. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ ఈ నిర్ణయం తీసుకుంది.

**2024లోనే టెస్టుల్లో అరంగేట్రం చేసిన సర్ఫరాజ్, పరిమిత అవకాశాల్లో రాణించినప్పటికీ జట్టులో స్థానం సుస్థిరం చేసుకోలేకపోయాడు. ఇప్పుడు అనూహ్యంగా లభించిన ఈ అవకాశంతో అతను మళ్లీ జట్టులోకి వచ్చాడు. అయితే, సర్ఫరాజ్ పునరాగమనం హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు జట్టు ఎంపిక విషయంలో కొత్త తలనొప్పి తెచ్చిపెట్టింది.**

వాస్తవానికి గాయపడిన సాయి సుదర్శన్‌ను నెం.3 స్థానంలో ఆడించాలని గంభీర్ భావించాడు. ఇప్పుడు అతని స్థానంలో వచ్చిన సర్ఫరాజ్‌కు ఆ బాధ్యతలు అప్పగించే అవకాశాలు చాలా తక్కువ. ఎందుకంటే.. సర్ఫరాజ్ ఎక్కువగా మిడిలార్డర్‌లో (నెం.5 లేదా నెం.6) బ్యాటింగ్ చేసేవాడు. దీంతో ఖాళీ అయిన నెం.3 స్థానంలో కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌ను ప్రమోట్ చేయడం లేదా యువ ఆటగాడు దేవదత్ పడిక్కల్‌కు అవకాశం ఇవ్వడం వంటి ప్రత్యామ్నాయాలను గంభీర్ పరిశీలిస్తున్నాడు. ప్రాక్టీస్ మ్యాచ్‌లో పడిక్కల్ అద్భుతమైన సెంచరీతో ఆకట్టుకోవడం అతని అవకాశాలను మరింత మెరుగుపరిచిందనే చెప్పాలి. శ్రీలంక ఎలెవన్‌తో జరిగిన ప్రాక్టీస్ మ్యాచ్‌లో మొదటి ఇన్నింగ్స్‌లో పడిక్కల్ నెం.3 స్థానంలో బ్యాటింగ్ చేయగా, రెండో ఇన్నింగ్స్‌లో రిషబ్ పంత్‌ను ఆ స్థానంలో పరీక్షించారు. మరోవైపు సర్ఫరాజ్ తన కెరీర్‌లో ఆడిన ఆరు టెస్టుల్లో ఎక్కువగా నెం.5, నెం.6 స్థానాల్లోనే బరిలోకి దిగాడు. అప్పుడప్పుడు నెం.4లో కూడా ఆడాడు. న్యూజిలాండ్‌పై తన ఏకైక టెస్ట్ సెంచరీని నెం.4 స్థానంలోనే నమోదు చేశాడు. ఈ నేపథ్యంలో అతన్ని మళ్లీ మిడిలార్డర్‌లోనే పరిగణించే అవకాశం ఉంది. గాలే వేదికగా జరగనున్న తొలి టెస్టులో భారత తుది జట్టు కూర్పు ఆసక్తికరంగా ఉండనుంది. ఓపెనర్లుగా కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్ బరిలోకి దిగడం ఖాయంగా కనిపిస్తోంది. పడిక్కల్ నెం.3లో, కెప్టెన్ గిల్ నెం.4లో ఆడే అవకాశం ఉంది. వికెట్ కీపింగ్ బాధ్యతలతో పాటు నెం.5 స్థానాన్ని పంత్ లేదా ధ్రువ్ జురెల్ భర్తీ చేయనున్నారు. నెం.6లో స్పిన్ ఆల్‌రౌండర్‌గా రవీంద్ర జడేజా, నెం.7లో మరో ఆల్‌రౌండర్‌గా సరాన్ష్ జైన్‌కు అవకాశం దక్కవచ్చు. ఇప్పటికే జడేజా, కుల్దీప్ రూపంలో ఇద్దరు లెఫ్టార్మ్ స్పిన్నర్లు ఉండటంతో కుడిచేతి వాటం ఆఫ్ స్పిన్నర్ అయిన సరాన్ష్ జైన్ వైపే యాజమాన్యం మొగ్గు చూపే సూచనలున్నాయి.

## 17 కిలోలు తగ్గిన సర్ఫరాజ్

టీమిండియాలో చోటు దక్కించుకోవాలంటే ప్రతిభ ఉంటే సరిపోదు. అవకాశాలు వచ్చినప్పుడు సత్తా చూపాలి. అదే సమయంలో ఫిట్‌నెస్, ఆటలో మెరుగుదలతో సెలెక్టర్ల నమ్మకాన్ని గెలవాలి. గత ఏడాదిన్నరగా సర్ఫరాజ్ ఖాన్ అదే పనిలో ఉన్నాడు. ఏకంగా 17 కిలోల బరువు తగ్గాడు. కశ్మీర్‌కు వెళ్లి ప్రత్యేకంగా సాధన చేశాడు. స్పిన్‌ను ఎదుర్కొనేందుకు గంటల తరబడి బ్యాటింగ్ చేశాడు. ఫలితంగా రెండేళ్ల తర్వాత భారత టెస్టు జట్టులోకి తిరిగొచ్చాడు. సాయిసుదర్శన్ గాయపడటంతో సర్ఫరాజ్‌కు మరో అవకాశం తలుపుతట్టింది. ఆగస్టు 15 నుంచి శ్రీలంకతో జరిగే రెండు టెస్టుల సిరీస్‌కు అతడిని ఎంపిక చేశారు. న్యూజిలాండ్‌తో 2024లో జరిగిన సిరీస్‌లో వరుసగా నాలుగు ఇన్నింగ్స్‌ల్లో విఫలమైన తర్వాత సర్ఫరాజ్ జట్టుకు దూరమయ్యాడు. అవకాశం కోసం ఎదురుచూస్తూనే తన లోపాలపై దృష్టి పెట్టాడు సర్ఫరాజ్. గత ఏడాదిన్నరలో 17 కిలోలు తగ్గాడు. ముంబయిలో వర్షాల కారణంగా సాధనకు ఇబ్బంది రావడంతో కశ్మీర్‌లోని షేర్-ఏ-కశ్మీర్ స్టేడియంలో గంటల తరబడి బ్యాటింగ్ సాధన చేశాడు. నెట్ బౌలర్లతో పాటు కశ్మీర్ ఆటగాళ్ల బౌలింగ్‌ను ఎదుర్కొన్నాడు. ముంబయిలోనూ సాధన ఆపలేదు. బీకేసీలోని ఎంసీఏ ఇండోర్ కేంద్రంలో ఆస్ట్రో టర్ఫ్‌పై బ్యాటింగ్ చేశాడు. కుర్లాలోని ప్రైవేట్ మైదానాల్లో ఎర్ర మట్టితో కూడిన పిచ్‌లపై సాధన చేశాడు. ముఖ్యంగా స్పిన్‌ను ఎదుర్కొనేందుకు తన ఆటను పదును పెట్టుకున్నాడు. ప్రస్తుతం భారత జట్టులో స్పిన్‌ను బాగా ఆడే బ్యాటర్లలో సర్ఫరాజ్ ఒకడిగా భావిస్తున్నారు. సాధారణ స్వీప్‌తో పాటు రివర్స్ స్వీప్‌ను సమర్థంగా ఆడగలడు. శ్రీలంక పిచ్‌లపై స్పిన్నర్లను ఎదుర్కోవడంలో ఈ నైపుణ్యం అతడికి ఉపయోగపడే అవకాశం ఉంది. ఇటీవల ఇంగ్లాండ్ లయన్స్‌పై భారత్-ఏ తరఫున 92 పరుగులు చేశాడు. బెక్హామ్‌లో జరిగిన ఇంట్రా-స్క్వాడ్ మ్యాచ్‌లోనూ సెంచరీ సాధించాడు. ఇప్పుడు జట్టులోకి వచ్చిన సర్ఫరాజ్‌కు తనను తాను నిరూపించుకునే మరో పెద్ద అవకాశం దక్కింది.






## షమీ ఆటపైనే దృష్టి పెట్టు

టీమిండియా సీనియర్ పేసర్ మహ్మద్ షమీకి మరోసారి నిరాశ ఎదురైంది. గాయాల కారణంగా పలువురు ఆటగాళ్లు జట్టుకు దూరమవుతున్నా.. 2027 వన్డే ప్రపంచకప్ సన్నాహకాలు మొదలైనప్పటికీ.. షమీ పేరు సెలెక్షన్ చర్చల్లో కనిపించడం లేదు. ఈ పరిస్థితిపై భారత మాజీ పేసర్ జహీర్ ఖాన్ స్పందించాడు. జట్టులోకి రావాలనుకుంటే షమీ తన చేతిలో ఉన్న పనిపైనే దృష్టి పెట్టాలని సూచించాడు. “ముందుకు ఎలా వెళ్లాలనేది షమీ నిర్ణయమే. మ్యాచ్‌లు ఆడుతూ బాగా రాణిస్తే జాతీయ జట్టుకు అందుబాటులో ఉన్నట్టే. ప్రస్తుతం జట్టు ఆలోచన మరోలా ఉండొచ్చు. కానీ ఆటగాడిగా మన ఆలోచన, మనం జట్టుకు ఎలా ఉపయోగపడగలమన్నది ముఖ్యం. షమీ ఇప్పుడు చేస్తున్నదే కొనసాగించాలి. మ్యాచ్‌లు ఆడటం, రాణించడం చాలా ముఖ్యం” అని జహీర్ చెప్పాడు. టీమిండియాలో పెరుగుతున్న గాయాలపైనా జహీర్ స్పందించాడు. జస్‌ప్రీత్ బుమ్రా వరుస సిరీస్‌లకు ఫిట్‌గా ఉండలేకపోతుండగా.. వాషింగ్టన్ సుందర్, సాయి సుదర్శన్, రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్య వంటి ఆటగాళ్లు కూడా గాయాలతో ఇబ్బంది పడుతున్నారు. అయితే గాయాలు ఆటలో భాగమేనని జహీర్ అన్నాడు. ఆటగాళ్ల పని భారం తగ్గించడం అవసరమే అయినా.. పరిస్థితులకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలని సూచించాడు. ముఖ్యంగా ఫాస్ట్ బౌలర్ గాయపడినప్పుడు తన చేతిలో ఉన్న విషయాలపై నియంత్రణ సాధించడం చాలా ముఖ్యమని చెప్పాడు. గాయానికి అసలు కారణం ఏంటో తెలుసుకున్న తర్వాతే ముందుకు వెళ్లాలని సూచించాడు.

## ఐదేళ్లకే ప్రపంచ చాంపియన్

భారతదేశం నుంచి అత్యున్నత స్థాయి మార్షల్ ఆర్ట్స్ కళాకారులు అరుదుగా వస్తుంటారు. కానీ, ఇప్పుడు ఆ పరిస్థితి మారుతున్నట్లు కనిపిస్తోంది. పంజాబ్‌లోని అమృత్‌సర్‌కు చెందిన ఐదేళ్ల ఫతే సింగ్ గిల్, దేశంలోనే అత్యంత పిన్న వయస్కుడైన ఎంఎంఏ ప్రాడిజీగా రికార్డులు సృష్టిస్తున్నాడు. ఇటీవల థాయ్‌లాండ్‌లోని పట్టాయాలో జరిగిన వరల్డ్ మార్షల్ ఆర్ట్ గేమ్స్ 2026లో స్కేట్స్‌పై గట్కా ప్రదర్శించి స్వర్ణ పతకం సాధించాడు. సిక్కుల సాంప్రదాయ యుద్ధ కళ అయిన గట్కాను స్కేట్స్‌పై ప్రదర్శించిన మొట్టమొదటి చిన్నారిగా ఫతే చరిత్ర సృష్టించాడు. సాధారణంగా చిన్న పిల్లలు క్రికెట్ బ్యాట్ పట్టుకోవడం నేర్చుకునే వయసులో, ఫతే మార్షల్ ఆర్ట్స్‌లో అద్భుతాలు చేస్తున్నాడు. అతని ప్రయాణం కేవలం రెండేళ్ల వయసులోనే ప్రారంభమైంది. అతని చేతి కదలికల్లోని ప్రత్యేకతను తల్లిదండ్రులు గమనించి, ఆ దిశగా ప్రోత్సహించారు. ఫతే తండ్రి రమణ్‌దీప్ కూడా ఒక అథ్లెట్. యూరప్‌లో బాడీబిల్డింగ్ పోటీలలో పాల్గొన్నారు. తన కొడుకు కూడా క్రీడల్లో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. రెండేళ్ల వయసులోనే ఫతే మణికట్టు కదలికలు గట్కాకు సరిగ్గా సరిపోతాయని గుర్తించి, ప్రత్యేకంగా ఓ కిర్పాన్ (సిక్కులు ధరించే కత్తి) తయారు చేయించి శిక్షణ ఇవ్వడం ప్రారంభించారు. ‘టైమ్స్ ఆఫ్ ఇండియా’తో ఫతే తల్లి నవప్రీత్ కౌర్ మాట్లాడుతూ పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. “ఫతే కడుపులో ఉన్నప్పుడు మంచి పనులు చేయాలని మా అమ్మ చెప్పేవారు. అది బిడ్డ భవిష్యత్తుకు మేలు చేస్తుందని అనేవారు” అని ఆమె గుర్తుచేసుకున్నారు. సోషల్ మీడియాలో ఫతే వీడియోలు చూసిన యూరోపియన్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్ అధికారి ఒకరు అతడిని ఆహ్వానించడంతో అంతర్జాతీయ ప్రయాణం మొదలైంది.



# ప్రమోషన్స్ చేయడం రాదు

దక్షిణాది చిత్ర పరిశ్రమలో లేడీ సూపర్‌స్టార్‌గా తిరుగులేని క్రేజ్ సంపాదించుకున్న నయనతార, తన సినిమాల ప్రమోషన్లకు దూరంగా ఉంటారనే విషయం అందరికీ తెలిసిందే. ప్రీ-రిలీజ్ ఈవెంట్లు, ఇంటర్వ్యూలకు ఆమె హాజరుకావడం చాలా అరుదు. అయితే, తన ఈ నియమాన్ని పక్కనపెట్టి, నిన్న జరిగిన 'టాక్సిక్' ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కు ఆమె హాజరై అందరినీ ఆశ్చర్యపరిచారు. తాను ఎందుకు వచ్చానో కూడా ఈ వేదికపై ఆమె స్వయంగా వెల్లడించారు. ఈ సందర్భంగా నయనతార మాట్లాడుతూ.. "నేను ప్రమోషనల్ ఈవెంట్లకు హాజరుకాకూడదని కాదు. నాకు ఆ పని సరిగ్గా చేతకాదు. అందుకే వాటికి దూరంగా ఉంటాను. కానీ, ఈ కార్యక్రమానికి రావడానికి హీరో యశ్ ఒక్కరే కారణం. ఆయన ఒక్క ఫోన్ కాల్ చేశారు, ఈ ఈవెంట్‌కు రావడానికి నాకు అది చాలు" అని తెలిపారు. కేవలం యశ్ కోసమే తాను ఈ కార్యక్రమానికి వచ్చానని స్పష్టం చేశారు. యశ్‌తో కలిసి పనిచేసిన అనుభవం గురించి చెబుతూ.. "చాలా మంది పెద్ద స్టార్స్ ఉంటారు. కానీ, యశ్‌ను మొదటిసారి కలిసినప్పుడు, తెరపై ఆయనకున్న లార్జర్-దెన్-లైఫ్ ఇమేజ్ నిజ జీవితంలో కూడా కనిపించింది. ఆయన వ్యక్తిత్వం కూడా అంతే గొప్పది" అని ప్రశంసించారు.



# హన్సిక 'మిస్టరీ లుక్'


నారా రోహిత్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'కపాలి'. పోలీస్ బ్యాక్‌డ్రాప్‌తో సాగే డిఫరెంట్ సైకలాజికల్ హారర్ థ్రిల్లర్‌గా ఈ సినిమాను దర్శకుడు రామ్ గన్ని రూపొందిస్తున్నారు. ఇందులో హన్సిక మోత్వాని కథానాయికగా నటిస్తోంది. విభిన్నమైన కాన్సెప్ట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ఇప్పటికే ఆసక్తి నెలకొనగా.. తాజాగా హన్సిక పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన ఆమె ఫస్ట్ లుక్ మరింత క్యూరియాసిటీని పెంచింది. మేకర్స్ విడుదల చేసిన ఫస్ట్ లుక్‌ను ఎంతో క్రియేటివ్‌గా డిజైన్ చేశారు. హన్సిక ముఖాన్ని బ్లాక్ అండ్ వైట్ హ్యాండ్ స్కెచ్ తరహాలో చూపించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆమె ఇంటెన్స్ ఎక్స్‌ప్రెషన్, సీరియస్ లుక్ చూస్తుంటే సినిమాలో ఆమె పాత్రకు చాలా ప్రాధాన్యత ఉన్నట్లు అనిపిస్తోంది. సాధారణమైన దుస్తులతో, మెడలో చిన్న చైన్‌తో కనిపిస్తున్న హన్సిక చూపుల్లో ఏదో తెలియని రహస్యం దాగి ఉన్నట్లుగా పోస్టర్‌ను రూపొందించారు. హన్సిక ముఖంతో పాటు పోస్టర్ బ్యాక్‌గ్రౌండ్‌లో కనిపించే అంశాలు కూడా సినిమా కథపై ఆసక్తిని పెంచుతున్నాయి. ప్రాచీన కాలానికి చెందినట్లుగా కనిపించే కొన్ని గుర్తులు, వింతైన సింబల్స్ పోస్టర్ చుట్టూ కనిపిస్తున్నాయి. మరోవైపు చీకటి అడవిలో భారీ చెట్ల మధ్య నుంచి సూర్యకాంతి ప్రసరించేలా రూపొందించిన విజువల్ కూడా ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా అడవిలో ఒంటరిగా నడుచుకుంటూ వెళ్తున్న ఓ వ్యక్తి నీడ పోస్టర్‌లో మరింత సస్పెన్స్‌ను క్రియేట్ చేస్తోంది. దీంతో 'కపాలి' కేవలం సాధారణ హారర్ కథ కాకుండా.. మిస్టరీ, సైకాలజీ, సస్పెన్స్ అంశాలతో కూడిన డార్క్ థ్రిల్లర్‌గా ఉండబోతుందా అనే ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది.



# ముందు కాల్చి, తర్వాతే మాట్లాడతాం: టబు

స్టార్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్, ప్రముఖ నటుడు విజయ్ సేతుపతి కాంబినేషన్‌లో వస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'స్లమ్‌డాగ్ - 33 టెంపుల్ రోడ్'. ఈ సినిమాపై మొదటి నుంచి భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ చిత్రం నుంచి, కీలక పాత్ర పోషిస్తున్న సీనియర్ నటి టబు క్యారెక్టర్ గ్లింప్స్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ వీడియో సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది. ఈ సినిమాలో టబు 'గౌరీ హెగ్డే' అనే పవర్‌ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. గ్లింప్స్ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ.. "భయంలేని, శక్తివంతమైన, ధైర్యవంతురాలు. భారతీయ సినిమా రత్నం టబును గౌరీ హెగ్డేగా పరిచయం చేస్తున్నాం" అని పూరి జగన్నాథ్ పేర్కొన్నారు. విడుదలైన వీడియోలో టబు తన పాత్రలో ఒదిగిపోయారు. కొందరిని కొడుతూ, బెదిరిస్తూ పవర్‌ఫుల్ ఆఫీసర్‌గా కనిపించారు. "మా స్టైల్‌లో మేము ముందు కాల్చి, ఆ తర్వాత మాట్లాడతాం" అంటూ విజయ్ సేతుపతికి ఆమె చెప్పే డైలాగ్ గ్లింప్స్‌కే హైలైట్‌గా నిలిచింది. చివర్లో "గౌరీ హెగ్డే - డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ఇన్‌కమ్ ట్యాక్స్" అని ఆమె తన హోదాను వెల్లడించడం ఆకట్టుకుంది. గతేడాది జులైలో ప్రారంభమైన ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తయిందని, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయని చిత్ర వర్గాలు తెలిపాయి. గతంలో విడుదల చేసిన టైటిల్ పోస్టర్‌లో విజయ్ సేతుపతి చేతిలో కత్తి, చుట్టూ డబ్బు కట్టలతో కనిపించి సినిమాపై క్యూరియాసిటీ పెంచారు. ఈ చిత్రాన్ని పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్, ఛార్మి కౌర్.. జేబీ మోషన్ పిక్చర్స్‌తో కలిసి జేబీ నారాయణరావు కొండ్రొళ్ల నిర్మిస్తున్నారు.

# 'వారణాసి'లో హనుమంతుడిగా రామ్‌చరణ్?



దర్శకధీరుడు రాజమౌళి, సూపర్‌స్టార్ మహేశ్‌బాబు కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న అత్యంత ప్రతిష్ఠాత్మక చిత్రం 'వారణాసి'. 'ఆర్‌ఆర్‌ఆర్'తో అంతర్జాతీయ స్థాయిలో సంచలనం సృష్టించిన తర్వాత రాజమౌళి రూపొందిస్తున్న సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై మొదటి నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. అందుకు తగ్గట్టుగానే సినిమా నుంచి వస్తున్న ప్రతి అప్డేట్ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. ఇప్పుడు ఈ చిత్రానికి సంబంధించి ఓ ఆసక్తికరమైన మల్టీస్టారర్ వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. హనుమంతుడి పాత్రలో రామ్ చరణ్ నటించనున్నట్లు తెలుస్తోంది.

# 'ఇంద్రపుత్ర'గా కిరణ్ అబ్బవరం



యంగ్ హీరో కిరణ్ అబ్బవరం ప్రస్తుతం 'చెన్నై లవ్ స్టోరీ' విజయానందంలో ఉన్నారు. ఐతే, తన కెరీర్ లోనే భారీ బడ్జెట్‌తో రూపొందే ఓ పౌరాణిక చిత్రం కోసం ఆయన ప్రేరణ అరోరా మరియు జీ స్టూడియోస్‌తో జతకట్టారన్న విషయం తెలిసిందే. ఐతే, ఈ చిత్రానికి 'ఇంద్రపుత్ర' అని పేరు పెట్టినట్లు చిత్ర బృందం తాజాగా అధికారికంగా ప్రకటించింది. 'కాంతార: చాప్టర్ 1' చిత్రానికి ఫస్ట్ అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేసిన శ్రీకాంత్ పుప్పాల ఈ పాన్-ఇండియా చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ అక్టోబర్‌లో ప్రారంభం కానుంది. కీర్తన్ సహ-నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రం, నిర్మాతలు ప్లాన్ చేస్తున్న పౌరాణిక ప్రపంచంలో మొదటి భాగం కానుంది. ఇక ఈ సినిమాకి సంబంధించిన నటీనటులు, సాంకేతిక నిపుణులు మరియు ప్రాజెక్ట్‌కు సంబంధించిన మరిన్ని వివరాలు రాబోయే రోజుల్లో వెల్లడి కానున్నాయి.

# మెగాస్టార్ సినిమాలో మీనాక్షి?



మెగాస్టార్ చిరంజీవి - బాబీ కొల్లి కాంబినేషన్‌లో ఓ సినిమా రాబోతుంది. చిరంజీవి కెరీర్‌లో 158వ చిత్రంగా తెరకెక్కనున్న ఈ సినిమా అప్ డేట్ కోసం మెగా ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఐతే, ఈ సినిమాలో మీనాక్షి చౌదరి ఓ పాత్రలో కనిపిస్తోందట. ఐతే, ఆమెది హీరోయిన్ పాత్ర కాదు అని, ఓ గెస్ట్ రోల్ లో మీనాక్షి చౌదరి నటిస్తోందని తెలుస్తోంది. ఇక ఈ సినిమా సెకండ్ హాఫ్ లో వచ్చే ఫ్లాష్ బ్యాక్ కోసం మెగాస్టార్ చిరంజీవి సరికొత్త లుక్ లో కనిపించబోతున్నాడు. అన్నట్టు ఈ ఫ్లాష్ బ్యాక్ లో మెగాస్టార్ పాత్ర మాఫియా నేపథ్యంలో ఉంటుందట. పైగా ఈ సినిమాలో మెగాస్టార్ పాత్రల్లో చాలా వేరియేషన్స్ ఉంటాయట. అలాగే, ఈ సినిమాలో ఫ్యామిలీ ఎమోషన్స్ ప్రధానంగా ఉంటాయని తెలుస్తోంది. స్టోరీ కూడా ప్రత్యేకంగా ఉంటుందట. చిరును కొత్తగా చూపించాలనే ఉద్దేశ్యంతో ఈ కథ రాసుకున్నారట బాబీ. కాగా ఈ సినిమాని కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మాతలు వెంకట్ కె నారాయణ, లోహిత్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. కాగా గతంలో చిరు, బాబీ కాంబినేషన్‌లో వచ్చిన వాల్తేరు వీరయ్య మంచి విజయం సాధించింది.

# ఏఆర్ రెహమాన్ కుమారుడికి ప్రమాదం

ప్రముఖ సంగీత దర్శకుడు, ఆస్కార్ అవార్డు గ్రహీత ఏఆర్ రెహమాన్ కుమారుడు ఏఆర్ అమీన్ ఈరోజు తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదం నుంచి స్వల్ప గాయాలతో బయటపడ్డారు. చెన్నైలోని ఒలింపియా టెక్ పార్క్ సమీపంలో ఆయన ప్రయాణిస్తున్న లగ్జరీ కారు, ఒక క్యాబ్‌ను ఢీకొనడంతో ఈ ఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం తెల్లవారుజామున 3:30 గంటల సమయంలో అమీన్ తన స్నేహితుడితో కలిసి జవహర్‌లాల్ నెహ్రూ రోడ్డులో గిండి వైపు ప్రయాణిస్తున్నారు. వారి వాహనం ఒలింపియా టెక్ పార్క్ వద్దకు రాగానే, ఓ పక్క రోడ్డు నుంచి క్యాబ్ ఒక్కసారిగా ప్రధాన రహదారిపైకి వచ్చింది. దీంతో అమీన్ ప్రయాణిస్తున్న కారు, క్యాబ్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అమీన్, అతని స్నేహితుడితో పాటు క్యాబ్‌లో ప్రయాణిస్తున్న ఒక ప్రయాణికుడికి కూడా స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే వారిని సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. వైద్య పరీక్షల అనంతరం చికిత్స అందించి, అందరినీ డిశ్చార్జ్ చేశారు. ఎవరికీ తీవ్రమైన గాయాలు కాలేదని పోలీసులు స్పష్టం చేశారు. అయితే, ప్రమాదంలో రెండు వాహనాలు దెబ్బతిన్నాయి.



"This newspaper/periodical is published by KALIDINDI SUMALATHA from 1-7-750/1-3, F 103, SRUTHI SADAN APTS ST PIOUS SCHOOL ROAD, RAMNAGAR, HYDERABAD, TELANGANA - 500020. on behalf of **RS USAR PUBLICATIONS**, edited by RAGHURAMA RAJU KALIDINDI and printed by **KALIDINDI SUMALATHA** at **KING DIGITAL OFFSET PRINTERS**, 1-7-750/1-3, F 103, SRUTHI SADAN APTS ST PIOUS SCHOOL ROAD, RAMNAGAR, HYDERABAD, TELANGANA – 500020. **PRGI NO: TGTEL/26/A2948**, Email: rsusarp@myyahoo.com, 9849350555, 9515121467